/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
14-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 251
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, గురువారం, తిథి : అమావాస్య తె.04.49 వరకు, నక్షత్రం: పుబ్బ, తె:02.01 వరకు, వర్జ్యం: మ.12.54-02.41 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.10-10.59 వరకు, రాహుకాలం: మ.01.42-03.13 వరకు



## జీ-20 భద్రతా విధులు భేష్..

పోలీసులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు!

2

వియత్నాంలో



## అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

9 అంతస్తుల భవనంలో చెలరేగిన మంటలు

56 మంది మృతి, 50మందికి పైగా గాయాలు

2

## రూ.7210 కోట్లతో ఈ-కోర్టు ప్రాజెక్టు 3



కొత్తగా 75లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి పలు నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం

యావత్ దేశ ప్రజల తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అభినందనలు

2





ఈ నెల 30 నుంచి

# ఆరోగ్య సురక్ష

### ప్రతి ఇంట్లో ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలి : సీఎం జగన్

జగనన్న సురక్ష తరహాలోనే ఈ ఆరోగ్య సురక్షని కూడా చేపట్టాలి

రూ.1 ఖర్చు కూడా లేకుండా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యం

ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్ ద్వారా ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సీఎం వైయస్ జగన్ సమీక్ష

**అమరావతి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):**

జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఇంట్లో జల్లెడ పట్టి.. ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్యసురక్షపై బుధవారం సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా.. ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే బ్రోచర్‌ని విడుదల చేశారు సీఎం జగన్. ఈ కార్యక్రమంలో మంత్రి విడదల రజని, సీఎస్ జవహర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆరోగ్య సురక్ష తర్వాత.. ..మిగతా 2లో




## అక్టోబర్ నుంచి భారీ సభలు

సీట్ల పంపకంపై ఇండియా కూటమి ముందడుగు..

బీజేపీని ఎదుర్కొనేందుకు ఇండియా కూటమి వ్యూహ రచన

అక్టోబర్ మొదటి వారంలో భోపాల్‌లో మొదటి బహిరంగ సభ

సీట్ షేరింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు స్పష్టం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :** ఇండియా కూటమి సమన్వయ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ మొదటి వారంలో మధ్యప్రదేశ్లోని భోపాల్‌లో మొదటి బహిరంగ సభను నిర్వహించాలని ప్రకటించింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, బీజేపీ అవినీతి పాలన వంటి ప్రధాన అంశాలను జనంలోకి తీసుకువెళ్లాలని స్పష్టం చేసింది. బుధవారం ఢిల్లీలో ఇండియా కూటమి సమన్వయ కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని పేర్కొంది. లోక్ సభ సీటు షేరింగ్ ప్రక్రియ ప్రారంభమైందని స్పష్టం చేసింది. లోక్సభ సీట్ షేరింగ్ ప్రారంభమైందని, త్వరలో పూర్తి నిర్ణయం తీసుకుంటామని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా తెలిపారు. జాయింట్ పబ్లిక్ ర్యాలీ భోపాల్లో నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. సమన్వయ కమిటీ మీటింగ్ ..మిగతా 2లో



## భారత్‌కు.. తొలి సీ-295

భారత వాయుసేనలోకి పవర్‌ఫుల్ విమానం..

స్పెయిన్‌లో అప్పగింతలు పూర్తి

తొలి సీ-295ని అందజేసిన ఎయిర్‌బస్

**మాడ్రిడ్, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :** స్పెయిన్‌కు చెందిన ఎయిర్ బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ సంస్థ రూపొందించిన సీ-295 వ్యూహాత్మక సైనిక రవాణా విమానాన్ని భారత్‌కు అప్పగించింది. భారత వైమానిక దళ సామర్థ్యాన్ని ఆధునికీకరించే లక్ష్యంతో రెండేళ్ల క్రితం రూ.21,935 కోట్ల ఒప్పందం జరిగింది. అందులో భాగంగా తయారైన తొలి విమానాన్ని దక్షిణ స్పానిష్ నగరమైన సెవిల్లెలోని ఏరోస్పేస్ ఉత్పత్తి కేంద్రం వద్ద భారత వాయుసేన చీఫ్ ఎయిర్ మార్షల్ వీఆర్ చౌదరి అందుకున్నారు. ఇవాళ ఆయన అందులో ప్రయాణించనున్నారు. భారత్ చేరుకున్న తరువాత ఈ విమానాన్ని ఈ నెల 20న హిండన్ ఎయిర్‌బస్‌లో అధికారికంగా వైమానిక దళంలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒప్పందంలో భాగంగా ఎయిర్ బస్ 2025 ..మిగతా 2లో

## ప్రత్యేకం.. ఆంతర్యం?

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 :** ఈ నెలలో ఐదురోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా నిర్ణయించడం దేశ రాజకీయాల్లో ఇటీవల చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఎజెండా ఏంటనే విషయాన్ని వెల్లడించకపోయినప్పటికీ.. అందులో 'ముఖ్యమైన' అంశాలున్నాయని చెప్పడంతో వీటిపై ..మిగతా 2లో



ప్రత్యేక సమావేశాలపై ఉత్కంఠ తెర..

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల అజెండా విడుదల!

17న అఖిలపక్షం భేటీ!

18 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు



## 20న కేబినెట్ సమావేశం

ఈ నెల 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు

అయిదు రోజుల పాటు జరగనున్నట్లు ప్రాథమిక సమాచారం

అవసరాన్ని బట్టి మరో రెండు రోజులు పెంచే అవకాశముంది

2



## చంద్రబాబు గొప్ప పోరాట యోధుడు..

తప్పుడు కేసులు చంద్రబాబును ఏమీ చేయలేవు

నా ఆత్మీయ మిత్రుడు చంద్రబాబు ఎప్పుడూ తప్పు చేయరు

తమిళ్ తలైవా, సూపర్ స్టార్ రజనీకాంత్

నారా లోకేశ్‌కు రజనీకాంత్ ఫోన్

వివరాలు.. 2లో

## రాజమండ్రి జైలుకు పవన్ కళ్యాణ్



నేడు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ములాఖత్‌కు అనుమతి

40 నిమిషాల పాటు భేటీ జరగుతుందని సమాచారం

ఇద్దరి మధ్య జరిగిన చర్చల వివరాలను మీడియాకు వెల్లడించే అవకాశం




## అక్రమ అరెస్టుపై ఆగని నిరసనలు

వివరాలు.. 2లో



## బాబు భద్రతపై మరింత శ్రద్ధ

బాబుతో న్యాయవాది లూథ్రా ములాఖత్



రాజమహేంద్రవరం జైలును తనిఖీ చేసిన జైళ్ల శాఖ డీజీ

చంద్రబాబును కలిసిన సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా

న్యాయం కనుచూపు మేర లేకుంటే ఇక కత్తి పట్టడమే

సిద్ధార్థ లూథ్రా ఆసక్తికర వ్యాఖ్యలు

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు భద్రతపై జైలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కోస్తాంధ్ర జైళ్ల డీజీ రవికిరణ్ బుధవారం సుమారు గంటపాటు జైల్లో తనిఖీలు చేశారు. బాబుకు కేటాయించిన స్నేహ బ్లాక్‌తో పాటు భద్రతను పరిశీలించారు. జైలు అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే చంద్రబాబు ఉంటున్న స్నేహ బ్లాక్ వద్ద సీసీటీవీ కెమెరాలతో భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఆర్మ్‌డ్ సిబ్బంది చంద్రబాబు వైపు ఎవరూ వెళ్లకుండా పహారా కాస్తున్నారు. బాబు సుముఖత వ్యక్తం చేస్తేనే ములాఖత్‌కు అనుమతిస్తున్నారు.

దాదాపు 40 నిమిషాల పాటు చంద్రబాబుతో ములాఖత్ అయిన లూథ్రా.. కోర్టులో బుధవారం జరిగిన పరిణామాలు, తదుపరి కార్యాచరణను వివరించినట్టు తెలిసింది. ములాఖత్ తర్వాత లూథ్రా.. చంద్రబాబు కుటుంబ సభ్యులు, టీడీపీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. చంద్రబాబుతో సమావేశమైన వివరాలతో పాటు న్యాయ పరంగా తీసుకోవాల్సిన అంశాలపై చర్చించినట్టు సమాచారం.

మరోవైపు సిద్ధార్థ లూథ్రా చేసిన ఓ ట్వీట్ ఆసక్తిగా మారింది. దీంతో ఈ ట్వీట్ సామాజిక మాధ్యమాలలో షేర్ చేస్తున్నారు. ఈ ట్వీట్‌లో గురు గోవింద్ సింగ్ సూక్తులు ప్రస్తావించారు. సిద్ధార్థ లూథ్రా ఆసక్తికర ట్వీట్ చేశారు. అన్ని ప్రయత్నాలు చేసినా.. న్యాయం కనుచూపు మేర లేకుంటే ఇక కత్తి పట్టడమేనంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పోరాటానికి ఇదే సరైన విధానమంటూ గురుగోవింద్ సింగ్ ప్రవచనాన్ని పేర్కొన్నారు. నేటి సూక్తి అంటూ సిద్ధార్థ లూథ్రా చేసిన ఈ ట్వీట్ సర్వత్రా చర్చనీయాంశమైంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణను ఈనెల 19కి హైకోర్టు వాయిదా వేసింది. విచారణను క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీఐడీ ..మిగతా 2లో



### మంచిమాట

ఎంత బాగా బండిని లాగినా
గుర్రానికి దెబ్బలు తప్పవు
ఎంతో రుచికరమైన పండ్లను
ఇచ్చిన చెట్టుకి
రాళ్ల దెబ్బలు తప్పవు
అలాగే ఎంత గొప్పవాడిగా
ఎదిగినా కొందరి
విమర్శలు తప్పవు

శుభోదయం

## ప్రత్యేకం.. ఆంతర్యం?

(మొదటిపేజీ తరువాయి)

మరింత ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఈనెల 17న అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈనెల 18 నుంచి మొదలుకానున్నాయి. అంతకుముందు రోజు 17న సాయంత్రం.. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకు సంబంధించిన ఆహ్వానం ఆ పార్టీల నేతలకు ఈ మెయిల్ ద్వారా పంపించాం' అని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఎక్స్ (ట్విటర్)లో వెల్లడించారు. ఈనెల 18 నుంచి 22 వరకు ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించారు. ఎజెండాలో ఏయే అంశాలు ఉన్నాయని చెప్పలేదు. కానీ, అందులో 'ముఖ్యమైన' అంశాలున్నాయని.. వాటిని సిద్ధం చేస్తున్నామని ఇటీవల పేర్కొనడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఐదు రోజులపాటు కొనసాగనున్న ఈ ప్రత్యేక సమావేశాలకు సంబంధించిన ఎజెండాను వెల్లడించకపోవడంపై ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. అయితే, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలతోపాటు ఇతర అంశాలపై చర్చించే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమావేశాల సమయంలోనే పార్లమెంటు పాత భవనం నుంచి కొత్త భవనానికి కార్యకలాపాలు మార్చవచ్చనేవార్తలు కూడా వినిపిస్తున్నాయి.

ఆ బిల్లుతో కలిపి నాలుగు ముఖ్యమైన బిల్లులను ప్రభుత్వం ఆమోదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ద అడ్వొకేట్స్ (సవరణ) బిల్లు, ద ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుల గురించి చర్చిస్తారని సమాచారం. వీటిని ఆగస్టు 3న రాజ్యసభలో ఆమోదించారు. మరోవైపు ద పోస్టాఫీసు బిల్లు-2023పై చర్చకు రాజ్యసభ ఎంపీలు సన్నద్ధమయ్యారు. ఉమ్మడి పౌరస్మృతిపై ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. 18న పాత భవనంలోనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వినాయక చవితిని పురస్కరించుకుని 19 నుంచి నూతన పార్లమెంట్ భవనంలో సమావేశాలు కొనసాగే అవకాశముంది.

## జీ-20 భద్రతా విధులు భేష్..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : ఢిల్లీలో గత వారం భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జీ-20 శిఖరాగ్ర సదస్సు విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఆ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న ప్రతి ప్రభుత్వ విభాగాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. సుష్మా స్వరాజ్ భవన్లోని జీ20 సెక్రటేరియట్‌లో ప్రధాని ఆకస్మికంగా పర్యటించారు. ఆయనతో పాటు విదేశాంగమంత్రి ఎస్.జై శంకర్ కూడా పాల్గొన్నారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులను పలకరించారు. సదస్సును విజయవంతం చేసేందుకు శ్రమించిన అధికారులకు ఆయన కృజ్ఞతలు తెలిపారు. ఈ వారంలోనే ప్రధాని జీ20 భద్రతా విధుల్లో పాల్గొన్న ఢిల్లీపోలీసులకు విందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఢిల్లీపోలీస్ కమిషనర్ సంజయ్ అరోడా ప్రతి జిల్లా నుంచి పోలీసుల వివరాల సేకరిస్తున్నారు. కానిస్టేబుల్ మొదలుకొని ఇన్స్పెక్టర్ వరకు ఆ జాబితాలో ఉన్నారు. మొత్తం 450 మంది పోలీసులతో జాబితా సిద్ధం చేస్తున్నారు. వారందరినీ జీ20 సదస్సు నిర్వహించిన 'భారత మండపం'లో ప్రధాని నరేంద్రమోదీ కలుసుకోనున్నారు. సీపీ సంజయ్ ఇది వరకే పోలీసులకు ప్రత్యేక ప్రశంస డిస్క్, అభినందన పత్రం అందజేశారు. కాగా.. దేశానికి ఖ్యాతి తెచ్చే కార్యకలాపాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషిని ప్రధాని గుర్తిస్తున్నారు. మేలో నూతన పార్లమెంటు భవనం ప్రారంభానికి ముందు.. ఆ నిర్మాణంలో పాలుపంచుకున్న కార్మికులను సత్కరించారు. జీ-20 సదస్సుకు ముందు, సదస్సు జరుగుతున్న సమయంలో ఢిల్లీపోలీసులు సవాళ్లతో కూడిన భద్రతా విధులు నిర్వర్తించారు. దేశాధినేతలకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తూ.. గోప్యత పాటించడానికి ప్రత్యేక సంకేత భాషను వినియోగించారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ విడిది చేసిన ఐటీసీ మౌర్యాకు అధికారులు పెట్టిన కోడ్నేమ్ పాండోరా. ఇక యూకే ప్రధాని రిషి సునాక్ బస చేసిన షంగ్రి-లా హోటల్ను 'సమర', నైజీరియా, నెదర్లాండ్స్, స్పెయిన్, మారిషస్ నేతలు, ప్రపంచ బ్యాంక్ అధికారులు విడిది చేసిన మెరిడియన్ను 'మహాబోధి'గా.. యూఏఈ యువరాజు ఉన్న తాజ్ మాన్ సింగ్ను పారామౌంట్గా పిలుచుకొన్నారు. దీంతోపాటు ది లలిత్, ది గ్రాండ్ వంటి ఇతర హోటళ్లకు కూడా ఇలా కోడ్ వరడ్స్ పెట్టుకొన్నారు. ప్రపంచ నేతలు సందర్శించిన రాజ్ఘాట్ను రుద్ర్పుర్గా వ్యవహరించారు. జీ20ప్రధాన వేదికైన ప్రగతి మైదాన్ను 'నికేతన్' అని పిలిచారు.

## రూ.7210 కోట్లతో ఈ-కోర్టు ప్రాజెక్టు 3

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : జీ20 శిఖరాగ్ర సదస్సును విజయవంతం చేసినందుకుగాను యావత్ దేశ ప్రజల తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అభినందనలు తెలుపుతూ చేసిన ఓ తీర్మానానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.7210 కోట్లతో ఈ-కోర్టు ప్రాజెక్టు 3, కొత్తగా 75లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి పలు నిర్ణయాలను కేబినెట్ ఆమోదించింది. కేబినెట్ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్ మీడియాకు వెల్లడించారు. రూ.7210 కోట్లతో ఈ-కోర్టస్ మిషన్ మోడ్ ప్రాజెక్టు మూడో దశకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవ్యవస్థలో మరింత పారదర్శకత, కాగిత రహిత కార్యకలాపాల కోసం రూపొందించిన ఈ-కోర్టులను వచ్చే నాలుగేళ్లలో అమలు చేస్తామని పేర్కొంది. ఈ ఫైలింగ్, ఈ పేమెంట్ వ్యవస్థకు ఉపయుక్తంగా ఉండే కోర్టు కాంప్లెక్సుల్లో 4400 ఈ-సర్వీసు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించింది. వీటితోపాటు రూ.1650 కోట్లతో మరో 75లక్షల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఉజ్వల యోజనకు అదనంగా మూడేళ్లలో వీటిని పంపిణీ చేస్తామని తెలిపింది.

**మోదీకి అభినందనలు..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. జీ20లో ఆఫ్రికన్ యూనియన్ చేరిక, గ్లోబల్ బయోఫ్యుయల్ అలయెన్స్ ఏర్పాటు వంటి ప్రధాని మోదీ ప్రతిపాదించిన అంశాలపై ఏకాభిప్రాయం తీసుకురావడం దేశం మొత్తానికి ఎంతో గర్వకారణమని కేబినెట్ ప్రశంసించింది. ఇలా జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ చేసిన ఓ తీర్మానాన్ని కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రతిపాదించగా.. దాన్ని కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# ఈనెల 30 నుంచి ఆరోగ్య సురక్ష

(మొదటిపేజీ తరువాయి)

సీఆర్డీఏపై కూడా సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈనెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారుల సమీక్షలో సీఎం జగన్ ప్రకటించారు. జగనన్న సురక్ష తరహాలోనే ఈ ఆరోగ్య సురక్షని కూడా చేపట్టాలన్నారు. సురక్ష తరహాలో ప్రతి ఇంటికి వెళ్లి, వారి సమస్యలను తెలుసుకోవాలి. ఒక నిర్ణీత రోజున వారికి మంచి జరిగేలా హెల్త్ క్యాంపు నిర్వహించాలి. సురక్ష ద్వారా ప్రతి ఇంట్లో జల్లెడ పట్టి.. ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలి. వాటికి పరిష్కారమిచ్చే గొప్ప బాధ్యతను మనం తీసుకుంటున్నాం అని సీఎం పేర్కొన్నారు. గ్రామంలో జల్లెడ పట్టి.. ఒక పర్టిక్యులర్ రోజు నాడు ఆ గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తాం. అందులో వారికి అవసరమైన పరీక్షలు చేయడం పాటు, మందులు, కళ్లద్దాలు ఇచ్చే బాధ్యత కూడా తీసుకుంటున్నాం. అలా జల్లెడ పట్టిన ఆ గ్రామాన్ని మ్యాపింగ్ చేసి... ఆ గ్రామంలో ఏ సమస్యలున్నాయన్నది తెలుసుకుని ఫ్యామిలీ డాక్టర్ విలేజ్ క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరిస్తారు. ఆ తర్వాత ఆ గ్రామంలో ప్రతి ఇంట్లో ఎవరకి ఎలాంటి ట్రీట్ మెంట్ జరగాలి, ఎలాంటి మందులు కావాలో సూచిస్తాం. ఒకవైపు తనిఖీలు చేస్తూనే.. మందులు కూడా ఇవ్వబోతున్నాం. ఇది చాలా పెద్ద మార్పు. దీనికి సంబంధించిన బాధ్యత మీరు తీసుకోవాలి అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రతి ఇళ్లు కవర్ కావాలి. క్రానిక్ పేషెంట్లు ఉన్న ఇళ్లను మరింత ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని పనిచేయడంతో పాటు వారిని చేయిపట్టుకుని నడిపించాలి. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలతో పాటు రక్తహీనత ఉన్నవాళ్లను కూడా గుర్తించాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, నియోనేటల్ కేసులతో పాటు బీపీ, షుగర్ వంటి వాటితో బాధపడుతున్నవారికి కూడా చికిత్స అందించాలి. ప్రతి మండలంలో నెలకు 4 గ్రామాల్లో ఈ క్యాంపులు నిర్వహించాలి. దీనివల్ల ప్రతి 6 నెలలకొకమారు ఆ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలోనూ హెల్త్ క్యాంపు నిర్వహించినట్లవుతుంది. ఈ నెల 30న కార్యక్రమం ప్రారంభమవుతుంది. రూ.1 ఖర్చు కూడా లేకుండా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యం అని సీఎం స్పష్టం చేశారు.



### 20న కేబినెట్ సమావేశం

అమరావతి: ఈ నెల 20న ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై మంత్రి మండలి నిర్ణయం తీసుకోనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించనుంది. కాగా, ఈ నెల 21 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు అయిదు రోజుల పాటు జరగనున్నట్లు ప్రాథమిక సమాచారం. అవసరాన్ని బట్టి మరో రెండు రోజులు పెంచే అవకాశముంది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లును ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. ఇవే కాకుండా కొన్ని ఆర్డినెన్సులకు సంబంధించిన బిల్లులు, మరికొన్ని కొత్త బిల్లులను సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

# బాబు భద్రతపై మరింత శ్రద్ధ

(మొదటిపేజీ తరువాయి)

సమయం కోరడంతో.. అందుకు హైకోర్టు అంగీకరించింది. అదే విధంగా సీఐడీ వేసిన కస్టడీ పిటిషన్‌పై ఈ నెల 18వ తేదీ వరకూ విచారణ చేపట్టవద్దని ఏసీబీ కోర్టును.. హైకోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబును 5 రోజులు కస్టడీకి కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఈ విషయాన్ని చంద్రబాబు తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టు దష్టికి తీసుకురావడంతో.. ఈ మేరకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా విచారణను ఈనెల 19వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. ఇందులో చంద్రబాబు నాయుడుని మొదటి నిందితుడిగా సీఐడీ పేర్కొంది. మరోవైపు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' పేరుతో టీడీపీ ప్రజా చైతన్య కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. దీంతో నేటి నుంచి ఈ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రభుత్వ కుట్రలను వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. అదే విధంగా టీడీపీ నేతలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు అరెస్టుపై ఓ పాటను విడుదల చేయగా.. అది సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అవుతుంది. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

**మూడో రోజూ గడిచిందిలా..**

చంద్రబాబు జైలు జీవితం గత రెండు రోజుల మాదిరిగానే మూడో రోజు కూడా సాగింది. తెల్లవారుజామున నిద్ర లేచిన చంద్రబాబు యోగా, వాకింగ్ చేసిన అనంతరం బ్లాక్ కాఫీ, డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్ సలాడ్తో అల్పాహారం తీసుకున్నారు. మధ్యాహ్నం అన్నం, రెండు కూరలతో.. రాత్రికి అన్నం, పుల్కా, కూరతో భోజనం చేసినట్లు తెలిసింది.

# రాజమండ్రి జైలుకు పవన్‌కళ్యాణ్

అమరావతి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో జనసేన చీఫ్ పవన్ కల్యా ణ్ ములాఖత్ కానున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబుతో పవన్ కల్యాణ్ పరామర్శించనున్నారు. ఇప్పటికే ములాఖత్ అయ్యేందుకు జైలు అధికారుల నుంచి అనుమతిలభించింది. అయితే, చంద్రబాబు, పవన్ మధ్య సుమారు 40 నిమిషాల పాటు భేటీ జరగుతుందని సమాచారం. ములాఖత్ తర్వాత ఇద్దరి మధ్య జరిగిన చర్చల వివరాలను మీడియాకు వెళ్లడించే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ ఏం మాట్లాడనున్నారు అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఏపీ రాజకీయాల్లో ఇదొక కీలక పరిణామమేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. చంద్రబాబు అరెస్టును పవన్ ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆయన అరెస్ట్ అయిన క్షణం నుంచి తెలుగు దేశం పార్టీ శ్రేణులకు అండగా నిలిచారు వపన్ కల్యాణ్. అరెస్టు చేసిన రోజు విజయవాడకు రావడానికి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. అర్ధరాత్రి హైడ్రామా నడిచింది. పోలీసుల తీరుకు నిరసనగా రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు పవన్. ఆంధ్రప్రదేశ్‌లోకి వచ్చేందుకు వీసా, పాస్‌పోర్టు కావాలా అని ప్రశ్నించారు. వైసీపీపై తాను పోరాటం చేస్తానని ధైర్యం కల్పించారు. అంతేకాదు..తిరిగి మరోరోజు అంటే సోమవారం నాడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ధర్నాలు చేయగా.. జనసేన పార్టీ వారికి మద్దతిచ్చింది. ఇదిలావుంటే సరైన సాక్ష్యాలు లేనప్పటికీ.. జ్యుడిషియల్ రిమాండ్ విధించడంపై చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. ఈ నెల 10న ఏసీబీ కోర్టు విధించిన జ్యుడిషియల్ రిమాండ్ ఉత్తర్వులు కొట్టివేయాలంటూ, తదుపరి చర్యలు జరగకుండా స్టే విధించాలంటూ క్వాష్ పిటిషన్ వేశారు. అయితే.. ఈ క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు గడువు కావాలని, సోమవారం విచారణ జరపాలని ఏఏజీ సుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం వినాయకచవితి పండుగ సెలవు ఉండటంతో ఆ మరునాడు వాదనలు వింటామని అన్నారు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి. దీంతో వచ్చే మంగళవారానికి ఈ పిటిషన్ వాయిదా పడింది. దీంతోపాటు అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా అదే రోజుకు వాయిదా పడింది. ఈ కేసులో చంద్రబాబు ఏ1గా ఉన్నారు. రింగ్ రోడ్డు కేసులో కూడా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టు అభ్యర్థించారు చంద్రబాబు. ఇది కూడా వచ్చే మంగళవారమే విచారణకు రానుంది.. అయితే వచ్చే సోమవారం వరకు చంద్రబాబును కస్టడీకి ఇవ్వొద్దని కోర్టు ఆదేశించింది.

# చంద్రబాబు గొప్ప పోరాట యోధుడు: రజనీకాంత్

అమరావతి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): తన మిత్రుడు చంద్రబాబు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపించే గొప్ప పోరాట యోధుడని, ఈ తప్పుడు కేసులు.. అక్రమ అరెస్టులు ఆయనని ఏం చేయలేవని తమిళ్ తలైవా, సూపర్ స్టార్ రజనీకాంత్ ధీమా వ్యక్తం చేశారు. నారా లోకేశ్‌కి ఫోన్ చేసి పరామర్శించిన రజనీ కాంత్... ధైర్యంగా ఉండాలని సూచించారు. తనకు ఆత్మీయ మిత్రుడై న చంద్రబాబు తప్పు చేయరని, చేసిన మంచి పనులు, నిస్వార్థమైన ప్రజా సేవ, ఆయనను క్షేమంగా బయటకు తీసుకొస్తాయని రజనీకాం త్ పేర్కొన్నారు. చంద్రబాబును కలిసిన లూథ్రా... తెలుగుదేశం అధినేత చంద్రబాబుని కలిసేందుకు సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి వెళ్లారు. ములాఖత్ ద్వారా చంద్రబాబును కలిసి న్యాయస్థానంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు వివరించారు. నేడు రాజమహేంద్రవరానికి జనసేన పార్టీ అధ్యక్షుడు... రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబును జనసే న అధినేత పవన్ కల్యాణ్ రేపు కలవనున్నారు. పవన్ చంద్రబాబుకు మద్దతు తెలపనున్నారు. చంద్రబాబు కుటుంబ సభ్యులను కూడా పవన్ కల్యాణ్ కలిసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. జనసేన నేతల సంఘీభావం.. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు విశాఖ జిల్లా జనసేన నేతలు సంఘీభావం తెలిపారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, చోడవరం ఇంచార్జ్ పీ.ఎస్. ఎన్.రాజు, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ బుధవారం రాజమహేంద్రవరంలో లోకేశ్‌ను కలిసి పరామర్శించారు. చంద్రబాబును తప్పుడు కేసులతోనే జైలుపాలు చేశారని మండిపడ్డారు. అక్రమ కేసులతో ప్రభుత్వం ప్రతిపక్షాలను ఇబ్బందులు పెడుతోందని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు చీత్కరించుకుంటున్నారని మండిపడ్డారు. తనకు అండగా నిలుస్తున్న జనసేన నేతలకు లోకేశ్ కతజ్ఞతలు తెలిపారు. వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు అంతా కలిసి పోరాడతామన్నారు.

**వారు తప్పక శిక్ష అనుభవిస్తారు: అశ్వనీదత్**

చంద్రబాబు నాయుడు అరెస్టును ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ ఖండించారు. ఆయణ్ని అరెస్ట్ చేసిన వారు తప్పక శిక్ష అనుభవిస్తారన్నారు. 'ది గ్రేట్ చంద్రబాబు నాయుడు గారిని ఇంత దుర్మార్గంగా అరెస్ట్ చేసిన వారెవరికీ పుట్టగతులుండవు. దీనికి పరిష్కారం త్వరలోనే ఉంది. మూడు, నాలుగు నెలల్లో ఎలక్షన్స్ రాగానే వారు శిక్ష అనుభవిస్తారు. 175 సీట్లలో 160 కచ్చితంగా చంద్రబాబు గెలుస్తారు' అని పేర్కొన్నారు.

# అక్రమ అరెస్టుపై ఆగని నిరసనలు

- అరెస్టు పిరికిపంద చర్య
- చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు
- బాబుకు అవినీతి మరక అంటించాలన్నదే జగన్ లక్ష్యం
- చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నేతల ఆగ్రహం

అమరావతి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): అవినీతి మరకను చంద్రబాబుకు అంటించాలనేదే జగన్ కుట్ర అని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ అన్నారు. అక్రమ కేసులకు టీడీపీ భయపడదు అని ఆయన స్పష్టం చేశారు. ఆరోపణ చేసి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని, ఓటమి భయంతోనే టీడీపీ, చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నారని పయ్యావుల పేర్కొన్నారు. భయపడేదే లేదు.. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పయ్యావుల.. ప్రశ్నించిన వారందరినీ అరెస్టు చేసుకుంటూ వెళ్తారా అని దుయ్యబట్టారు. ఇలానే చేసుకుంటూ పోతే రెండు సీట్లకే పరిమితమవుతారని హెచ్చరించారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా కేసు నమోదు చేసి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించిన పయ్యావుల.. వైసీపీ ప్రభుత్వం వచ్చాక 2021లోనే సీమెన్స్ అద్భుత పనితీరు ప్రదర్శించిందని సర్టిఫికెట్ ఇచ్చారు కదా అని గుర్తు చేశారు. ఒప్పందం ప్రకారం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్ని అందాయని ఒకవైపు చెబుతున్నారు... తిరిగి నిధులు పక్కదారి పట్టాయంటూనే ఇంతవరకూ నిరూపించలేకపోయారు అని పేర్కొన్నారు. కేవలం అవినీతి మరకను చంద్రబాబుకు అంటించాలనేదే జగన్ కుట్ర.. అక్రమ కేసులకు టీడీపీ భయపడదు అని చెప్పారు. రాజకీయ రణక్షేత్రంలో టీడీపీ పదింతల శక్తితో ఎదుర్కొంటుందని తెలిపారు. ప్రజా వ్యతిరేకతను దష్టి మళ్లించడానికే.. ప్రభుత్వం, సీమెన్స్, డిజైన్‌టెక్ ఒప్పందం చేసుకున్నా.. సీమెన్స్ కూడా ఎలాంటి ఫిర్యాదు చేయలేదే.. సీమెన్స్ సంస్థను ప్రతివాదిగా ఎందుకు చేర్చలేదు.. ఒక్క రూపాయి అయినా పక్కదారి పట్టిందని నిరూపించగలరా అని పయ్యావుల సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా ఏ ఒక్కరోజైనా నోటీసు ఇవ్వలేదు.. ప్రజా వ్యతిరేకతను దష్టి మళ్లించేందుకే జగన్ ప్రయత్నాలు అని స్పష్టం చేశారు. ఒప్పందం చేసుకున్న సీమెన్స్‌ను కోర్టు పరిధిలోకి ఎందుకు తీసుకురావట్లేదో అర్థం కావడంలేదు.. నిజాలు వెలుగులోకి వస్తాయనే సీమెన్స్‌ను పక్కన పెడుతున్నారు అని తెలిపారు. ఆరోపణ చేసి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని, ఓటమి భయంతోనే టీడీపీ, చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. విచారణ ఎదుర్కొనే ధైర్యం లేకనే... రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వారం రోజులు సమయం కోరడం సాగదీత ధోరణే అని అన్నారు. కోర్టులో విచారణ ఎదుర్కోలేక డొంకతిరుగుడుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలు ఎదుర్కోలేక చేసే పిరికిపంద చర్యగా కనకమేడల అభివర్ణించారు. న్యాయప్రక్రియను కూడా అడ్డుకోవాలని జగన్ చూస్తున్నారని, చేసిన తప్పుల నుంచి జగన్ తప్పించుకోలేరని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని ఈ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్న ఆయన.. కక్షసాధింపు కోసం ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశ రాజకీయాల్లో ఈతరహా వ్యక్తిగత కక్షసాధింపు చర్యలు ఇప్పటివరకూ లేవని చెప్పారు.

## భారత్‌కు.. తొలి సీ-295

(మొదటిపేజీ తరువాయి)

నాటికి 'ఫ్లై అవే' కండిషన్లో ఉన్న 16 విమానాలను డెలివరీ చేస్తుంది. మిగిలిన 40 విమానాల అమరిక, తయారీ భారత్‌లోని టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్(టీఏఎస్ఎల్)లో జరుగుతుంది. ఇందుకోసం రెండు కంపెనీల మధ్య ఒప్పందం ఖరారైంది. గతేడాది అక్టోబరులో వడోదరలో '295 విమానాల' తయారీ కేంద్రానికి ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. ప్రైవేట్ కన్సార్టియం ద్వారా తయారయ్యే మొదటి సైనిక విమానం ఇది. భారత వైమానిక దళంలో ఆరు దశాబ్దాల కిందట అవ్రో-748 విమానాలను ప్రవేశపెట్టారు. వాటిని సీ-295 విమానాలతో భర్తీ చేయనున్నారు. సీ-295 కోసం 39 ఆపరేటర్ల నుంచి 280 దాకా ఆర్డర్లు వచ్చాయని తయారీ కంపెనీ పేర్కొంది. దాంతో ఇది బరువు, మిషన్ క్లాస్లో ఓ సాటిలేని విమానంగా మారిందని వెల్లడించింది. 5-10 టన్నుల బరువును మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన సీ-295 ఎయిర్‌క్రాఫ్ట్ 71మంది సైనికులు లేదా 50 మంది పారాట్రూపర్లను వ్యూహాత్మక ప్రాంతాలకు తరలించగలదు. అలాగే, ప్రస్తుతం వినియోగంలో ఉన్న భారీ విమానాలు చేరుకోలేని ప్రదేశాలకు సైతం లాజిస్టిక్ కార్యకలాపాలు సాగించగలదు. ఈ విమానం ప్రత్యేక మిషన్లతోపాటు విపత్తు ప్రతిస్పందన, సముద్ర గస్తీ విధులను నిర్వహించగలదు. సెవిల్లెలో తొలి విమానాన్ని మేలోనే రూపొందించగా.. రెండో విమానం తయారీ దశలో ఉంది. వచ్చే ఏడాది మేలో ఆ విమానం భారత వైమానిక దళానికి స్పెయిన్ కంపెనీ అందజేయనుంది. భారత వైమానిక దళానికి చెందిన ఆరుగురు పైలట్లు, 20 మంది సాంకేతిక నిపుణులు ఇప్పటికే సెవిల్లెలో శిక్షణ పూర్తి చేసుకొన్నారు. వచ్చే ఏడాది నవంబరు నుంచి వడోదరలో సీ-295 విమానం అసెంబ్లింగ్ కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే భారత వైమానిక దళం ప్రపంచంలోనే అతిపెద్ద సీ-295 ఆపరేటర్ అవుతుందని ఓ అధికారి పేర్కొన్నారు.

## అక్టోబర్ నుంచి భారీ సభలు

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మాట్లాడారు. సీట్ షేరింగ్ విధానం ప్రారంభమైందని చెప్పారు. పార్టీల చర్చలు జరిపి వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు.

**కుల గణన అంశంపై నిర్ణయం..**

జేడీయూ, ఆర్జేడీ ప్రతిపాదించిన కుల గణన సర్వే సమస్యను పరిగణలోకి తీసుకుంటామని ఇండియా కూటమి సమన్వయ కమిటీ నేడు తీర్మానించింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ చెప్పారు. ఈ రోజు 14 మంది సమన్వయ కమిటీ మీటింగ్కు 12 మంది హాజరయ్యారు. ఇందులో ప్రధానంగా టీఎంసీ అభ్యర్థి, ఎంపీ అభిషేక్ బెనర్జీ గౌర్హాజరయ్యారు. కుల గణన అంశాన్ని కూటమి చేపట్టడాన్ని టీఎంసీ ఎప్పటి నుంచో వ్యతిరేకిస్తోంది. ఆ పార్టీ సభ్యులు మీటింగ్కు హాజరు కానప్పటికీ బుధవారం ఆ అంశాన్ని చర్చించి, నిర్ణయం తీసుకున్నారు. కుల గణన అంశాన్ని బిహార్లోని జేడీయూ, ఆర్జేడీలు ముందుకు తీసుకువచ్చాయి. జులైలో జరిగిన ఇండియా కూటమి మీటింగ్లోనే ఈ అంశంపై పోరాడాలని కూటమికి అభ్యర్థనలు వచ్చాయి. కానీ కూటమిలోని టీఎంసీ దీనిని వ్యతిరేకించింది. అటు.. సీటు షేరింగ్ అంశంలోనూ టీఎంసీ చీఫ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో సీటు షేరింగ్ చేసే ప్రసక్తే లేదని అన్నారు. నేడు సాయంత్రం ఇండియా కూటమి సమన్వయ కమిటీ సమావేశమయింది. సమన్వయ కమిటీ ఢిల్లీలో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నివాసంలో భేటీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో సీట్ షేరింగ్ , ఎన్నికల ప్రచారం తదితర అంశాలపై చర్చించారు.

## అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

వియత్నాం, సెప్టెంబర్ 13 : వియత్నాంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 56 మంది మరణించారు. అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడం వల్ల మరో 50మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన మంగళవారం అర్ధరాత్రి రాజధాని హనోయ్‌లో జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సుమారు 70 మందిని రక్షించామని.. మరో 54 మంది క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొమ్మిది అంతస్తుల భవనంలోని పార్కింగ్ ప్రాంతంలో మంగళవారం రాత్రి మంటలు మొదలయ్యాయి. అవి తర్వాత పైఅంతస్తులకు వ్యాపించినట్లు పోలీసులు వివరించారు. ఈ భవనంలో 150కి పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం వరకు కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో 56 మంది మతి చెందారు. 54 మంది క్షతగాత్రులను వివిధ ఆస్పత్రులకు తరలించారు. చనిపోయిన 56 మందిలో 39 మందిని పోలీసులు గుర్తించినట్లు వియత్నాం అధికారిక మీడియా సంస్థ బుధవారం తెలిపింది.

# అనుపల్లిలో హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం

- పూల వర్షం కురిపించిన అనుపల్లి ప్రజలు
- సంక్షేమాన్ని వివరిస్తూ.. సమస్యలు తెలుసుకున్న హర్షిత్ రెడ్డి



రామచంద్రాపురం, సెప్టెంబర్ 13, మనం న్యూస్: రామచంద్రాపురం మండలం అనుపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. అనుపల్లి గ్రామ శివార్లలో డప్పులు కొట్టి.. టపాకాయలు పేల్చి.. పూల వర్షం కురిపించి.. జేజేలు పలుకుతూ యువత ఘన స్వాగతం పలికారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి వచ్చే ఎన్నికల్లో తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి విజయం వరించాలని ప్రార్థించారు. ఆ తర్వాత గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం నాలుగు ఏళ్లుగా అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సానిక సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ జాబితాను చేత బట్టుకుని ఇంటి ముందుకు వచ్చిన హర్షిత్ రెడ్డికి అక్కడి మహిళలు హారతులతో సాదర స్వాగతం పలికారు. కరోనా కష్టంలో నేనున్నానని భరోసా కల్పించిన చెవి రెడ్డి బిడ్డ పట్ల అక్కడి గ్రామస్తులు చూపిన ఆదరణ, అంతులేని అభిమానం వ్యక్తం చేస్తూ వచ్చే ఎన్నికలలో మోహిత్ రెడ్డి విజయానికి కష్టపడి పనిచేస్తామని మాట ఇచ్చారు. గడప గడపకు వెళ్లి జనంతో మమేకమైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి దృష్టికి స్థానిక ప్రజలు తీసుకు వచ్చిన సమస్యలను తన వెంట వచ్చిన అధికారులకు వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ జడ్పి టిసి ఢిల్లి రాణి, మండల పార్టీ కన్వీనర్ వై చంద్రశేఖర్ రెడ్డి, మండల ఇంచార్జ్ గణపతి నాయుడు,, నల్లందుసుధాకర్ రెడ్డి సర్పంచ్ గోవర్ధన్ అలియాస్ శ్యాంభా యాదవ్, నాయకులు నరహరి, శంకర్ రెడ్డి, ముని కృష్ణారెడ్డి, బాబు రెడ్డి, హరినాథ్ రెడ్డి, సాంబశివారెడ్డి, దేవరాజు రెడ్డి, సతీష్ రెడ్డి, ఎర్రమరెడ్డి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారుప్రత్యేక ఆకరణ గా బైక్ ర్యాలీఅనుపల్లికి వస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి నెమలగుండ్ల పల్లి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీతో అనుపల్లి గ్రామంలోకి చేరుకోగానే అక్కడి మహిళలు హారతులు, గుమ్మడి కాయలతో దిష్టి తీసి స్వాగతం పలికారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోండి

- చిట్టిబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



చిత్తూరు, సెప్టెంబర్ 13, మనం న్యూస్: దేశంలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో సాంప్రదాయ చేతి వృత్తి శ్రామికులకు హస్త కళాకారులకు అండగా నిలవడం కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్, పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ పథకం సెప్టెంబర్ 17 న విశ్వకర్మ జయంతి రోజు నుండి ప్రారంభమవుతుంది. గ్రామ పట్టణ సచివాలయాల్లో ఆన్లైన్ నమోదు చేస్తారు 18 రకాలైన చేతి వృత్తిదారులు వడ్రంగులు కమ్మరులు కుమ్మరులు శిల్పులు తాపీ పనివారు క్షురకులు రజకులు దర్జీలు లాంటి వారికి ఈ పథకం వర్తిస్తుంది రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత శిక్షణ ఇస్తారు శిక్షణ పూర్తయిన తర్వాత గుర్తింపు కార్డును యోజన సర్టిఫికెట్ ను ఇవ్వడం జరుగుతుంది మొదటి దశలో ఒక లక్ష రూపాయలు రెండవ దశలో రెండు లక్షల రూపాయల రుణాన్ని ఐదు శాతం సబ్సిడీతో అందిస్తారు ఈ పథకం కింద నమోదైన వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ బ్రాండింగ్ మద్దతు కూడా ఇవ్వడం జరుగుతుంది. సచివాలయాలకు వెళ్లి వెంటనే తమ పేరును రిజిస్టర్ చేసుకోవాలి .కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ దేశంలోని వెనుకబడిన కులాలకు చేతివృత్తుల వారికి చేయూతనివ్వడానికి ప్రవేశపెట్టిన పథకం విశ్వకర్మ యోజన కావున ఈ పథకాన్ని తప్పక వినియోగించుకోవాలని ఆపేక్షిత లబ్ధిదారులను భారతీయ జనతా పార్టీ కోరుతుంది.విశ్వకర్మ యోజన పథకం గురించి బిజెపి కరపత్రాలను ప్రింట్ చేసి అవగాహన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు,, మీడియా ఇంచార్జ్ రామభద్ర జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, తోట పాలెం వెంకటేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిబాబు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మోహిత్‌ను మీ బిడ్డగా ఆదరించండి

- గడప గడపలో.. ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 13, మనం న్యూస్: చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని.. మీ బిడ్డగా ఆదరించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ అభ్యర్థించారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పాతకాల్వ పంచాయతీలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించగా స్థానిక మహిళలు ఆమె వెంట నడిచారు. ప్రతి ఇంటా చెవిరెడ్డి లక్ష్మీకి హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి గడపలో మహిళలు కుంకుమ బొట్టు పెట్టి సాదరంగా గౌరవించారు.అనంతరం చెవిరెడ్డి లక్ష్మీ వారితో మాట్లాడుతూ గత ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరించారని, వచ్చే ఎన్నికల్లో ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని అలాగే ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పం, జగనన్న సహకారంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి పల్లెలో అభివృద్ధి పనులకు నాంది పలికారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించండి.. తండ్రికి తగ్గ తనయుడుగా అందరికీ అందుబాటులో ఉండి మంచి చేస్తారన్నారు. చెవిరెడ్డి బిడ్డగా కాకుండా మా ఇంటి బిడ్డగా మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని ఆమెకు గ్రామస్తులు మాట ఇచ్చారు.

## స్విమ్స్ అత్యవసర చికిత్స విభాగంలో మార్పులు

- రోగులకు మెరుగైన వైద్య సేవలు



తిరుపతి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ను టీటీడీ పరిధిలోకి తీసుకున్నతరువాత స్విమ్స్ ను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకువెళ్లేలా టీటీడీ చైర్మన్, టీటీడీ ఈవో, జేఈవో సలహాలు సూచనల జరిగినది ఇవ్వడం జరిగిందని మెడికల్ సూపరిడెంటెంట్ డాక్టర్ రాము బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈమేరకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. ఆర్, వి. కుమార్ ఆధ్వర్యంలో బర్డ్ హాస్పిటల్ ప్రత్యేక అధికారి డాక్టర్. రెడ్డప్ప రెడ్డి సమన్వయంతో స్విమ్స్ అత్యవసర విభాగంలో మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి అత్యవసర విభాగంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది,పారామెడికల్ అనుబంధ సిబ్బంది సమన్వయతో ఒక పటిష్ట విధానంలో అత్యవసర సేవలు అందిస్తున్నారన్నారు. విచ్చేసిన రోగులకు తక్షణమే వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం వలన ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, సేవలు కొరకు విచ్చేసిన వారు కూడా సేవల పట్ల సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారన్నారు. రానున్న కొద్దికాలంలోనే స్విమ్స్ అత్యవసర విభాగాల సేవలను మరింతగా విస్తృతం చేసి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రణాళికలు అమలు పరచడం జరుగుతుందన్నారు. కావున అత్యవసర సేవలను సద్వినిగం చేసుకోవాల్సిందిగా స్విమ్స్ డైరెక్టర్ కోరారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, నర్సింగ్, అనుబంధసిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## సంక్షేమ అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

- నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి
- గడపగడపకు మన ప్రభుత్వం



బేతంచర్ల సెప్టెంబర్ 13, మనం న్యూస్ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సంక్షేమ అభివద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రాష్ట్రంలో అర్హులైన వారికి పథకాలు అభివద్ధి పనులు చేస్తున్నారని గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అన్నారు పట్టణంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యుడు వైస్ కాజా హుస్సేన్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ సభ్యుడు మూర్తుజావలి వైసిపి నాయకుడు బాబుల్ రెడ్డి పట్టణంలో కోటపేటలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు కాలనీలో లబ్ధి పొందిన పథకాలను తెలుపుతూ నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ సిహెచ్ చలం రెడ్డి లబ్ధి పొందిన కుటుంబాలతో మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు పట్టణ మండలంలో అభివద్ధి పనులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వేలకోట్లతో అభివద్ధి పనులు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కొత్త పెన్షన్లు అందిస్తున్న నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి వైస్ ఖాజా హుస్సేన్ పట్టణంలో కోటపేట కాలనీలో కొత్త పెన్షన్లను నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు వైస్ కాజా హుస్సేన్ అర్హులైన వారికి

## ఘనంగా పౌష్టికాహార మహోత్సవం



తొట్టంబేడు, సెప్టెంబర్ 13, మనం న్యూస్:మండలంలోని పెద్ద కన్నలి అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహారం మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద కన్నలి సర్పంచ్ రమా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నెలకొని ఉన్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందనీ అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రతి ఒక్కరికి మంచి ఆహారంతో పాటు వైద్య సేవలు కూడా నిర్వహిస్తున్నారనీ అన్నారు. అంగన్వాడి టీచర్ ముని లక్ష్మి మాట్లాడుతూ అలాగే చిరు ధాన్యాల వల్ల కలిగే లాభాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్స్ పద్మ, రాధమ్మ, విజయ అలాగే ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం సంధ్య, ఆశా వర్కర్ మంజుల,శక్తి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం బాదూరులో పోషణ మాసోత్సోవం

రామచంద్రాపురం, సెప్టెంబర్ 13, మనం న్యూస్: మండలంలోని కుప్పం బాదూరులో బుధవారం సుపోషిత భారత్ సాక్షర స్వసక్త పోషక ఆహారాల లోపాలను నిరక్షరాస్యత లేని స్వయంశక్తిగల ఆంధ్రప్రదేశ్ వీటిపై వివరించడం జరిగిందని డాక్టర్ పూర్ణ తెలిపారు శప్రసవం తర్వాత తల్లి శిశువు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు ఈకార్యక్రమంలో ఐసిడిసి సూపర్ వైజర్ రేవతి,ఎ యన్ ఎం గిరిజమ్మ,మాలతి, శాంతి,కుప్పమ్మ ఉపాధ్యాయురాలు రాజేశ్వరి గర్భిణీలు బాలింత తల్లులు పాల్గొన్నారు

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ప్రారంభం



జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 12, (మనం న్యూస్): జూపాడు బంగ్లా మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ మండలంలోని గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నందు 14 అండర్ 17 బాలురకు టోర్నమెంట్ కం సెలక్షన్స్ మంగళవారం ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం భారతి బంగ్లా గ్రామ సర్పంచ్ మొట్ట బాలయ్య తాసిల్దార్ బి పుల్లయ్య యాదవ్ ఎంపీపీ పి సువర్ణమ్మ వైసీపీ నాయకుడు సూది రెడ్డి రమేష్ రెడ్డి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరప్ప ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనాథ్ వీరందరూ కలిసి సమూహంగా కబడ్డీ క్రీడలను యుద్ధం కట్ చేసి క్రీడలను ప్రారంభించారు మండలంలోని తొమ్మిది పాఠశాలల నుండి దాదాపుగా 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు క్రీడలలో అత్యున్నతమైన ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేస్తారని మండల కోఆర్డినేటర్ పి శ్రీనివాసులు తెలియజేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రీడల్లో ప్రతిభా సూపితే క్రీడాకోటలో ఉద్యోగాలు సాధించవచ్చున్నారు క్రీడలు చదువును సమానంగా చేసుకోవాలన్నారు మానసిక ఉల్లాసం ఆరోగ్యంగా శరీర దఢత్వంగా ఉంటారన్నారు క్రీడలలో మండల స్థాయి నుంచి తాలూకా స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి రాణించినప్పుడే తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు గురువులకు మంచి పేరు ఇచ్చినట్టు ఉంటుందన్నారు.

## ప్రజల ఆశీర్వాదం మరోసారి సీఎం జగనన్నకే

- బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం
- గడపగడపలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రజల సంతృప్తి
- ఎమ్మెల్యే తోగూర్ అర్థర్





నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 13, (మనం న్యూస్): వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు ఎలాంటి విభేదాలు చూపకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగనన్న పై ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడు కొనసాగుతుందని ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ పేర్కొన్నారు. బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలోని సచివాలయం 2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను చదివి వినిపిస్తూ ప్రజల విన్నవించిన పలు సమస్యలపై పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. జగనన్న ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివద్ధి అధికారి శోభారాణి, డిప్యూటీ తాసిల్దార్ సోమశ్వరిదేవి, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి,వైసిపి నాయకులు ఉదయ్ కిరణ్ రెడ్డి, హరి సర్వోత్తమ రెడ్డి, వైసీపీ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు ఇనయాతుల్లా, దామగట్ల రత్నం, నాగటూర్ ఉపసర్పంచ్ సగినేలా హుస్సేనయ్య, మల్యాల శంకరయ్య, మరియు వివిధ శాఖల అధికారులు వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాస్టర్లకు గౌరవ వేతనంపై హర్షం

- ఏపి బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్



తిరుపతి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లండన్ నుంచి రాగానే మొదటి సంతకం పాస్టర్ల గౌరవ వేతనం రిలీజ్ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా యావత్ భారత దేశంలోనే మొట్ట మొదటిసారిగా పాస్టర్లను గౌరవ వేతనంతో, గౌరవించిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కిందన్నారు.ఇంతకు ముందు ఎంతోమంది ముఖ్యమంత్రులు మాట ఇచ్చి మాట తప్పారని,కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధిగమించి నెల నెల గౌరవ వేతనం అందేలా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి యావత్ క్రైస్తవ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు.ఈనెల ఒక్కొక్కరికి 25వేల రూపాయలు అంటే 5 నెలల గౌరవ వేతనం అందించారని హర్షం వెక్తం చేశారు.

## కొత్త పెన్షన్స్ పంపిణీ చేసిన సర్పంచ్



జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 13, (మనం న్యూస్): మండల కేంద్రంలోని పారుమంచాల గ్రామ సచివాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం సోషల్ వెల్ఫేర్ మద్దిలేటి కొత్తగా వచ్చిన 31 పెన్షన్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం మాట్లాడుతూ గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు పెన్షన్కు నమోదు చేసుకోవాలని వాలంటర్స్ కు సూచించారు గ్రామంలో కులాలు మతాలు వర్గాలు రాజకీయం చూడకుండా ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ అందించడమే నా లక్ష్యం అని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు టి రసూల్ ఎం రంగస్వామి దుబాయ్ బాబు పాణ్యం రామచంద్రుడు వాలంటరీ శ్రీను సురేంద్ర గాని మౌలాలి వార్డ్ నెంబర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రిలే నిరాహార దీక్షలు

- టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ
- రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చిన పులివర్తి నాని



చంద్రగిరి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, బుధవారం చిత్తూరు పార్లమెంటు ,చంద్రగిరి నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పిలుపుమేరకు స్థానిక టవర్ క్లాక్ వద్దకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకుని, తిరుపతి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును స్కిల్ డెవలప్మెంట్‌లో అవినీతి చోటు చేసుకుందన్న కుట్రతో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చంద్రబాబుకు తోడుగా సైకో పాలనకు నిరసనగా మేము సైతం అంటూ ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ దీక్షా శిబిరంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు .ఉదయం నుంచి సాయంత్రం వరకు శిబిరం లోనే ఉంటూ నాయకులలో, కార్యకర్తల లో ఆత్మ స్థైర్యం నింపారు. వందలాది మంది అభిమానులు నిరాహార దీక్షకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులకు కానీ, ప్రజల ఆస్తులకు గాని ఎలాంటి నష్టం వాటిల్లకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని తమ అధిష్టానం ఆదేశించిందంటే వారికి వున్న ఉన్నత విలువలు ఏమిటో తెలుస్తూ ఉందని చెప్పారు. సైకో జగన్ అభివృద్ధిని కోరుకునే చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయటానికి లండన్ నుంచే కుట్రపన్నినా, క్రమశిక్షణ కలిగిన టిడిపి శ్రేణులు ఏమాత్రం ఆగ్రహానికి పూనుకోలేదని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఏడు రాష్ట్రాలలో సీమెన్స్ సంస్థ స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా యువతకు ఉత్తమ శిక్షణ అందించిందని ,ఆ రాష్ట్రాలలో ఎక్కడా జరగని అవినీతి మన రాష్ట్రంలోనే జరిగినట్లు మసీబూసి మారేడు కాయ చేయటం వైసిపి ప్రభుత్వ వక్రబుద్ధికి నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. వైసిపి ఓడిపోతుందని ఎన్నికల సర్వేలు కోడై కూస్తున్న నేపథ్యంలో టిడిపి శ్రేణులలో ఆత్మస్థైర్యం దెబ్బతీయటానికి అధినాయకుడు చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని దేశమంతా చర్చించుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ కక్షతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని, జాతీయస్థాయిలో పలు పార్టీల నాయకులు, మీడియా చెబుతుండటాన్ని ఆయన గుర్తు చేశారు. సామాజిక సేవా బాధ్యత కింద భావి భారత పౌరులైన యువతను సాంకేతిక నిపుణులుగా తయారు చేయటానికి తాము సేవా భావంతో ముందుకు వచ్చామని, ఇందులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదని చెబుతున్న డీజి టెక్ కంపెనీ వ్యాఖ్యలను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని నాని ప్రశ్నించారు.నేటి మనప్రధానమంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్ లో కూడా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నుంచి నేటికీ కొనసాగుతుందని, అక్కడ జరగని అవినీతి ఏపీలో ఏవిధంగా జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సాంకేతికా పరమైన శిక్షణ ఇచ్చి ఎందరో నిరుద్యోగ యువతకు చంద్రబాబు ఉద్యోగ అవకాశం కల్పించారని వివరించారు. చంద్రన్న ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టాలని చూశారని చెప్పారు.అయితే ఉన్న పరిశ్రమలను దౌర్జన్యాలతోరాష్ట్రం నుంచి పారదోలి నిర్వీర్యం చేసిన దానికి తోడు యువతను మరింత కుంగ తీయడానికి ఆర్థిక నేరస్తుడైన , బెయిలు పక్షి జగన్ కంకణం కట్టుకున్న ట్లు తెలుస్తోందన్నారు.సైకో ముఖ్యమంత్రి నియంత పోకడల వల్ల, రాష్ట్ర అభివృద్ధి అంటే పట్టని వైసీపీ మంత్రుల రెచ్చగొట్టే ప్రసంగాలతో రాష్ట్రంలో శాంతిభద్రతుల కు విఘాతం కలుగుతోంద ని నాని ఆవేదన వ్యక్తం చేశారు. సైకో జగన్ కు తోడు కొందరు అధికారులు కూడా సైకో విధానాన్ని అవలంబించడం బాధాకరమన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా,చట్ట వ్యతిరేకంగా, పోలీసు అదికారులపై ఒత్తిడి తెచ్చి చంద్రబాబును రిమాండ్ కు తరలించిన సీఎం జగన్ త్వరలో అభాసు పాలవుతారని నాని జోస్యం చెప్పారు.అవినీతికి పాల్పడింది ఎవరో? రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించింది ఎవరో అన్న విషయాలను కాలమే నిర్ణయిస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసిన ముఖ్యమంత్రి జగన్ కు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.తమ అధినేత చంద్రబాబుకు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుకు రాజ్యాంగం అన్నా, ప్రజాస్వామ్యం అన్నా గౌరవం ఉంది కాబట్టే శాంతియుత వాతావరణం లో నిరసనలను కొనసాగించాలని సూచించారని గుర్తు చేశారు.ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయొద్దని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని తమ నాయకులు తమకు పదేపదే చెప్పటం లోనే వారికి ప్రజా సంక్షేమం పైన ఉన్న ఆరాటం తెలుస్తూ వుందన్నారు. రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలానికి చెందిన వందలాది మంది కార్యకర్తలు మహిళలు పాల్గొనటం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా ఆత్మస్థైర్యంతో మన చంద్రబాబు నాయుడు రిమాండ్ నుంచి విడుదలయ్యే వరకు కొనసాగిద్దాం అన్నారు.

## ఆయుష్మాన్ భవ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



తిరుపతి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : స్థానిక జిల్లా కలెక్టరేట్ సచివాలయంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ్ క్యాంపెయిన్ బ్యానర్, పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కె .వెంకట రమణా రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద మరియు నిరుపేద కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టబడిన పథకమని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ్ క్యాంపెయిన్ ను విజయవంతం చేయాలనీ అన్నారు. ఆయుష్మాన్ భవ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆరోగ్యకరమైన భారత్ - సామర్థ్యం గల భారత్ అనే నినాదంతో నేడు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము వారిచే వర్చువల్ విధానంలో ప్రారంభించబడింది అన్నారు. ఈనెల సెప్టెంబర్ 17 నుండి దేశ వ్యాప్తంగా ఆరోగ్య మరియు సంక్షేమ కేంద్రాలు మరియు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల వద్ద వారానికి ఒకసారి ఆరోగ్యమేళాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్ యొక్క పెంపు - ఆయుష్మాన్ ఆప్ కేద్వార్ 3.0 కింద ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన అని అన్నారు. అదేవిధంగా రక్తదాన క్యాంపులు నిర్వహించి స్వచ్ఛంద రక్తదానంపై సమాచారం పంచుకోవడం జరుగుతుందని, స్వచ్ఛందంగా అవయవ దానం కొరకు ప్రతిజ్ఞ చేపట్టడం అన్నారు. అక్టోబర్ 2 న ఆయుష్మాన్ కార్డుల పంపిణీ మరియు ఏబిహెచ్ఏ ఐడి జనరేషన్ మరియు ఆరోగ్య పథకాలకు సంబంధించిన సమాచారం ఇవ్వబడునని తెలిపారు. ప్రజా సంక్షేమానికి ఆయుష్మాన్ ఒక వరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డా. శ్రీహరి, అడిషనల్ డీఎంహెచ్ఓ సుధారాణి, జిల్లా టీబీ, లెప్రసి,ఎయిడ్స్ అధికారిని అరుణ సులోచన, ఎస్పీఎంఓ డా. శ్రీనివాసులు తదితర వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిగ్ బాస్ అసోసియేట్ స్పాన్సర్'గా హైయర్ ఇండియా




తిరుపతి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : గృహోపకరణాలలో గ్లోబల్ లీడర్ హైయర్ అప్లయెన్సెస్ ఇండియా (హైయర్ ఇండియా) రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 కోసం అసోసియేట్ స్పాన్సర్గా వ్యవహరిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు సతీష్ ఎన్ ఎస్ తెలిపారు. బుధవారం స్థానిక తిరుమల బైపాస్ రోడ్డు లో ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ ఆయన విలేకరులతో మాట్లాడుతూ టెలివిజన్ షోలలో ఒకటైన బిగ్ బాస్ 7 తెలుగు షోను వినూత్నమైన పద్ధతులు అందరిని ఆకర్షించేలా అందిస్తున్నారు.రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రేక్షకులు దీనిని ఆదరించడం అభినందనీయమన్నారు. సాంకేతికతతో నడిచే గృహోపకరణాలను అందించడం ద్వారా భారతీయ వినియోగదారుల రోజువారీ జీవితంలోభాగం కావడానికి హైయర్ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. అలాంటి సంస్థ బిగ్ బాస్ 7ను సమర్పించి,ప్రేక్షకులకు అందించడం శుభపరిణామం అన్నారు. మా వినియోగదారులు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని వీక్షించి ఆదరించాలని కోరారు.

## భూ ఆక్రమణపై రోడ్డెక్కిన మొరసనపల్లి గ్రామస్తులు

- పెద్దిరెడ్డి కాన్వాయ్‌ను అడ్డగించిన గ్రామస్తులు



శాంతిపురం, సెప్టెంబర్ 13, మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం లో ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వస్తున్న విషయాన్ని తెలుసుకుని మొరసనపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు మంత్రిని కలవడానికి జాతీయ రహదారిపై బైఠాయించి వారి యొక్కసమస్యను తెలియజేయడానికి పెద్దిరెడ్డి కాన్వాయ్ ను అడ్డగించారు. గ్రామ పంచాయతీ ప్రజల అవసరాల కోసం ఉంచిన ప్రభుత్వ స్థలాన్ని వైసిపి పార్టీ శాంతిపురం మండల కన్వీనర్ దండపాని మరొక వైసీపీ నేత కే రామచంద్రప్ప అనువారు ఆక్రమించు కున్నారని మొరసనపల్లి పంచాయతీ సర్పంచ్ జగదీష్, ఎంపీటీసీ ఆర్ముగం, జిల్లా బీసీ నేత సుబ్రహ్మణ్యం మరియూ మొరసనపల్లి పంచాయతీకి చెందిన ఐదు గ్రామల ప్రజలు వినతి పత్రం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ, విద్యుత్ మరియు భూగర్భ గనులు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమర్పించారు.గ్రామస్తుల కథనం మేరకు శాంతీపురం మండలం మొరసనపల్లి గ్రామ పంచాయితీ కనమలదొడ్డి రెవెన్యూ గ్రామ లెక్క దాఖలాలో నంజ సర్వే నెం. 26/11లో విసీర్ణం ఎ.0.64. సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించారని, మా పంచాయితీకి సంభంధించిన వారపుసంతను జాతీయ రహదారి మీదే జరుపుకొంటున్నాము. సదరి సంత అంగన్వాడి భవనముకు, ప్రాథమిక పాఠశాల అనుకొని జరుగుతుండడం వలన అటు విధ్యార్థులకు ఇటు గ్రామస్థులకు ప్రయాణీకులకు రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుచున్నదని సదరి విషయమై ఎమ్మెల్సీ భరత్‌కు శాంతీపురం మండల తహశీల్దారు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుతం సదరు ప్రభుత్వ జమీను అతి ఖరీదు చేయడంతో వీరు ఇరువురు దీనిపై కన్నేసి పై కనబరచిన సర్వేనెంబరులో ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ కట్టడములు నిర్మించుచున్నారు. గ్రామస్థులు వెళ్లి ప్రభుత్వ స్థలములో అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని ప్రశ్నించగా వారు ఇరువురు గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యం చేస్తున్నారు అని అన్నారు. వీరిపై చర్యలు తీసుకుంటూ సదరు జమీనును సుమారు 20 గ్రామాల ప్రజల సౌకర్యార్థంగా మొరసనపల్లి గ్రామ పంచాయితీకి అప్పచెప్పవలసినగా గ్రామ ప్రజలు తెలిపారు. ఆక్రమించిన వారు మరియు ఫిర్యాదు చేసిన వారు ఇరువురు వైసిపి పార్టీకి చెందిన వ్యక్తులు కావడం కోసమెరుపు. ఈ విషయంపై త్వరితగతిన న్యాయం చేయాలని లేకపోతే ముకుమ్మడిగా వైసిపి పార్టీకి రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని మొరసనపల్లి పల్లి గ్రామ సర్పంచ్ జగదీష్ అన్నారు.ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు సంఘటన స్థలానికి చేరుకుని మొరసనపల్లి గ్రామ ప్రజలకు వారి మద్దతును తెలియజేశారు.

## చంద్రబాబుకు మద్దతు తెలుపుతూ టిడిపి శ్రేణుల రిలే నిరాహార దీక్ష



శాంతిపురం, సెప్టెంబర్ 13, మనం న్యూస్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు మండల కేంద్రంలో రీలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈ యొక్క అక్రమ అరెస్టు ముమ్మాటికి వైసిపి ప్రభుత్వ రాజకీయ కుట్రను కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమని అన్నారు. ప్రజలు సైకో జగన్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను అక్రమాలను వారి దౌర్జన్యాలను గమనిస్తున్నారని కచ్చితంగా వచ్చే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని నామరూపాలు లేకుండా చేసి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజా శ్రేయస్సు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడు కష్టపడే నారా చంద్రబాబునాయుడు లాంటి వారిపైనే అక్రమ కేసులు బనాయిస్తే అభిమానులు ప్రజలు చూస్తూ ఊరుకోరని మీకు సరైన విధంగా సరైన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. పలువురు జాతీయ నేతలు మరియు జాతీయ మీడియా నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు తీవ్రంగా ఖండిస్తూ ఇది ఒక హేయమైన చర్యగా అభివర్ణించారు.ఈ రిలే నిరాహార దీక్షలో శాంతిపురం మండలానికి సంబంధించిన 23 పంచాయతీల లోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పివి నాగరాజ్, విజయరామ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, ఆర్ఎస్ మని,ఏఎంసి నాగరాజు, చంద్రశేఖర్, ఉయ్యాల జయరాం రెడ్డి, గోపాల్, రుద్రప్ప, బాలకృష్ణ,బసవరాజు, నామాలప్ప,సుబ్బు, రాజేంద్ర, మంజునాథ్, కేదారనాథ్, మాజీ ఎంపీపీ పుష్ప నారాయణ స్వామి, మాజీ జెడ్పిటిసి శకుంతల శ్రీనివాసులు, అనసూయ, సుగుణమ్మ, చంద్రకళ, శ్యామల, పాల్ రాణి,పలువురు మహిళా నేతలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిహారం పూర్తిగా ఇవ్వకుండానే ఇండ్లు ఖాళీ చేయమని దౌర్జన్యం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 13, మనం న్యూస్: ఎస్సీ సెల్ నాయకుడు మునేయ్య ఇంటి వద్ద ఇల్లు ఖాళీ చేయాలని పోలీసులు యత్నంమాకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఎస్సీ నాయకుడు మునేయ్య అన్నారు. శ్రీకాళహస్తి...అధికారుల అత్యాహం తప్పిదాల వల్ల స్థానికులు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంటున్నాయి.. పరిహారశీ ఇవ్వకుండా ఓ ఎస్సి నాయకుడిని ఇల్లు ఖాళీ చేయాలని బుధవారం ఉదయం నుంచి పో లీసులు సిబ్బంది అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్టణంలో చర్చియా శంగా మారింది. పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి పనులు ఓ ప్రవేట్ కంపెనీ వారు నిర్వహిస్తున్నారు. బాధితులకు ఇవ్వాల్సిన నష్టప రిహారం ఇవ్వకుండా తమ ఇల్లును బలవంతంగా కాళీ చేయాలని పట్టణ పోలీసులందరూ మూకుమ్మడిగా దాడి చేయడం బాధాకరమని ఒకటవ వార్డు వియంపల్లి కి చెందిన ఎస్సీ నాయకుడు మునేయ్య వాపోయాడు. ఈ సందర్భంగా భార్య భర్తలు ఇద్దరు మాట్లాడుతూ... తమకు నష్టపరిహారం ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యమని భార్య భర్తలు ఇద్దరు వాపోయా రు. దీనిపై దళిత సంఘ నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని అతని కి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గంధం చంద్రశేఖర్ మాట్లాడుతూ. దళిత వర్గాలపై భౌతిక దాడులు అధికమవుతున్నాయని చట్టాలు తుంగ లో తొక్కుతున్నారని.. మాట్లాడే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నార ని రాజ్యాంగ చట్టాలు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఎస్ సి నా యకుడికి న్యాయం జరగాలని అతనికి మరో నాలుగు ఇండ్లకు న్యాయప రంగా చెందాల్సిన నష్టపరిహారం అందించాలని కోరారు.

## టిడిపి రిలే నిరాహార దీక్ష ప్రారంభం

- చంద్రబాబు అరెస్టుకు మద్దతుగా మేము సైతం అంటూ తిరుపతి టిడిపి నాయకులు



తిరుపతి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : టిడిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మేము సైతం అంటూ తిరుపతిలో టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు.బుధవారం స్థానిక మున్సిపల్ ఆఫీసు ఎదుట మేము సైతం అంటూ తిరుపతి టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్ష ను టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గం రిలే నిరాహార దీక్షను బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, కృష్ణ యాదవ్, జగన్నాథం, పులిగోరు మురళి, వట్టి కుంట చిన్నబాబు, దంపూరి భాస్కర్ యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు పుష్పావతి, బుజ్జి బాబు నాయుడు, రుద్రకోటి సదాశివం, శ్రీనివాసులు, టిడిపి యువత నాయకులు బ్యాంకు శాంతమ్మ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ



తొట్టంబేడు, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : మండలంలోని తొట్టంబేడు పంచాయతీలోని సచివాలయం-1 పరిధిలో అర్హత కలిగిన 5 గురికి నూతనంగా పెన్షన్లు మంజూరైనాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డి ప్రత్యేకమైన చొరవ చూపి అర్హత కలిగిన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేసే విధంగా కృషి చేసినట్లు తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య తెలిపారు. బుధవారం సచివాలయంలో సర్పంచ్ సుబ్బయ్య చేతుల మీదుగా నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారునికి అందించే విధంగా స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తొట్టంబేడు పంచాయతీలో ఎవరికైనా ప్రభుత్వ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని, అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందని వారికి పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో గడప గడప కార్యక్రమం జయప్రదం చేయండి

- మునిసిపల్ చైర్మన్ సుదీర్



కుప్పం, సెప్టెంబర్ 13,మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునిసిపల్ చైర్మన్ సుదీర్ తెలిపారు మున్సిపాలిటీ నందుమన జిల్లా ఎమ్మెల్సీ భరత్ చేపడుతున్న గడపగడపకు కార్యక్రమం గురువారంన కు మున్సిపాలిటీ నందు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ లోని 17 వ వార్డు లో రేపు ఉదయం 7.00 గంటలకు తపాలరాజ వీధి లో అంజనేయస్వామి గుడి దగ్గర పూజ కార్యక్రమం చేసి కార్యక్రమం ప్రారంభమవుతుంది, మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ మరియు వైస్ చైర్మన్లు గ,మరియు స్థానిక వార్డు కౌన్సిలర్ దేవకి రంగన్న ఆధ్వర్యంలో జరుగును,కావున మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు హాజరవుతారు.. కావున మున్సిపాలిటీకి లోని,మరియు నియోజకవర్గం లోని స్టేట్ చైర్మన్ రెస్కో చైర్మన్ , ఏఎంసి చైర్మన్ , వార్డు కౌన్సిలర్లు, ద్రావిడ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వార్డు ఇంచార్జ్ లు నాలుగు మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైఎస్ ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిలు, స్టేట్ డైరెక్టర్లు,టౌన్ బ్యాంక్ చైర్మన్ , పిఏసిఎస్ చైర్మన్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మరియు అడ్వైజరీ కమిటీ మెంబర్లు, ఆంజనేయ గుడి చైర్మన్ కుమారేశ్, గంగమ్మ గుడి చైర్మన్, మైనారిటీ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, షాది మహల్ చైర్మన్ అధికార ప్రతినిధి మైనారిటీ యూత్ ప్రెసిడెంట్లు, యూత్ వైస్ ప్రెసిడెంట్లు,వక్ఫ బోర్డ్ సభ్యులు, బిఎస్ఎన్ఎల్ కమిటీ మెంబర్స్, వివిధ మాజీ చైర్మన్లు, మున్సిపాలిటీ కో కన్వీనర్, మహిళా పార్టీ అధ్యక్షురాలు మరియు మైనార్టీ విభాగ పార్టీ అధ్యక్షురాలు, కుప్పం బిల్డింగ్స్ సొసైటీ చైర్మన్ , బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్లు, ప్రచార కార్యదర్శి, వివిధ శాఖల మాజీ చైర్మన్లు, నూతనంగా వేసిన మున్సిపాలిటీ వార్డు కమిటీ మెంబర్లు, పార్టీ ప్రెసిడెంట్లు, మహిళా పార్టీ ప్రెసిడెంట్లు, నూతనంగా ఎన్నుకోబడిన సచివాలయ కన్వీనర్లు, మరియు గృహ సారథులు, బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ మెంబర్లు, మున్సిపల్ ప్రచార కార్యదర్శి, వక్స్ బోర్డ్ డైరెక్టర్ లు, యూత్ ప్రెసిడెంట్లు, యూత్ వైస్ ప్రెసిడెంట్లు, వివిధ మాజీ చైర్మన్లు, మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్లు, విద్యార్థి విభాగ అధ్యక్షులు, సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలనిమునిసిపల్ చైర్మన్ సుదీర్ కోరుచున్నారూ.

## లే అవుట్ల అనుమతులను గడువులోగా ఇవ్వాలి

- కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, సెప్టెంబరు 13. (మనం బ్యూరో) : లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం జిల్లా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (20) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన (8) దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.వి. అప్పారావు, పంచాయితీరాజ్ ఇ.ఇ కెవికె. శ్రీనివాస్, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర్లు, వెంకట్రాం, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ సుజాత, అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ ఓటర్ల జాబితాపై నిగ్గు తేల్చండి

- కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయ బాబు
- ఖమ్మం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు



ఖమ్మం, సెప్టెంబర్ 13. (మనం న్యూస్) : ఖమ్మం నియోజక వర్గ పరిధిలో ఉన్న డబుల్ ఓటర్ల జాబితా పై నిగ్గు తేల్చాలని కోరుతూ ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగర మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయ బాబు బుధవారం ఫిర్యాదు చేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా ఐదు వేలకుపైగా ఓటర్ల పేర్లు రెండు వేర్వేరు పోలింగ్ బూత్ కేంద్రాల్లో నమోదై ఉన్నట్లు తాము గుర్తించామని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వారు గుర్తించిన జాబితాను ఎన్నికల అధికారికి అందచేశారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గంలో 3320 మంది ఓటర్ల పేర్లు ఇక్కడే ఉన్న రెండు వేర్వేరు పోలింగ్ బూత్‌లలో నమోదై ఉండగా పాలేరు, మధిర, వైరా, ఇల్లందు నియోజకవర్గాల పరిధిలో ఉన్న 2083 మంది ఓటర్ల పేర్లు అక్కడ ఉన్న ఇక్కడ ఉన్న పోలింగ్ బూత్ కేంద్రాల్లో ఓటర్లు గా నమోదై ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి వాటిని తొలగించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మలీదు జగన్, సర్పంచ్ మందడపు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సిఏ పనుల జాప్యంపై కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆగ్రహం



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13. (మనంప్రతినిధి) : ఎస్‌సిఏ నిధులతో చేపట్టిన పనులతో చేపట్టిన పనులలో జాప్యం జరగడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో 2020-21, 21-22, 22-23 మూడు సంవత్సరాల్లో చేపట్టిన పనుల ప్రగతిపై వైద్య, విద్యా, పీఆర్, ఆర్ అండ్ బీ,గిరిజన ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 35 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టినట్లు చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి చేపట్టిన పనులు ఎందుకు పూర్తి చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. టెండర్ ప్రక్రియలో కూడా జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినప్పటికి ఎందుకు పనులు పూర్తి చేయలేకపోతున్నారని, మీ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మంజూరు చేసిన నిధులకు సంబంధించి రికార్డులు పక్కా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి, వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆర్ అండ్ బి ఈ భీంలా, పీఆర్ ఈ ఈ శ్రీనివాసరావు, మంగ్యా, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ తనాజీ డీఈఓ వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగానికి హబ్‌గా నిలువనున్న ఖమ్మం

- 8 ఎకరాల్లో వైద్య కళాశాల ఏర్పాట్లు పూర్తి
- ఈ విద్యా సంవత్సరంలో 100 సీట్లతో తరగతులు ప్రారంభం
- నేడు ప్రారంభించనున్న మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్





ఖమ్మం, సెప్టెంబర్ 13. (మనం బ్యూరో) : ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. పాత కలెక్టరేట్, రోడ్డు భవనాల శాఖ కార్యాలయం కలుపుకొని 8 ఎకరాల్లో వైద్య కళాశాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ వైద్య కళాశాలను ప్రారంభించనున్నారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం అనుమతి లభించిన దరిమిలా తరగతుల నిర్వహణకు సిద్ధంగా ఉంది. ఈ విద్యా సంవత్సరం నుండి 100 సీట్లతో తరగతులు ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయింది. పాత కలెక్టరేట్ భవనాన్ని రెన్నోవేషన్ చేపట్టి, రూ.8.5 కోట్లతో పరిపాలన, లైబ్రరీ, పరీక్షలు, టీచింగ్ హాళ్ళు గా, పాత పౌరసరఫరాల కార్యాలయం, ఇవిఎం గోడౌన్ ను మ్యూజియం, బయోకెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హేమటాలజీ, అంఫిబియా ల్యాబ్ లు, డిస్కషన్ హాల్, లెక్చర్ హాళ్లు, పాత గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయంలో బయో కెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, పాత రోడ్డు భవనాల శాఖ కార్యాలయంలో బాలికల హాస్టళ్లుగా తీర్చిదిద్దారు. ల్యాబ్ లకు సంబంధించి పరికరాలు, కళాశాలకు సంబంధించి ఫర్నీచర్, కంప్యూటర్ సామాగ్రి అంతా ఏర్పాటు పూర్తయింది. అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తయింది. ప్రభుత్వ వైద్య కళాశాల కు ప్రభుత్వం 6 గురు ప్రొఫెసర్లు, 5 గురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 27 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను కేటాయించగా, వారందరూ విధులకు రిపోర్ట్ చేశారు. ఇప్పటికే కళాశాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.166కోట్లను మంజూరు చేసింది. ఖమ్మం ఆసుపత్రిలో ఉన్న అధునాతన పరికరాలు, సౌకర్యాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్, సూర్యాపేట, ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం రోగులు వస్తున్నారు. దీంతో ఖమ్మం మెరుగైన వైద్యానికి కేంద్రంగా ఇప్పటికే గుర్తింపు పొందింది. వైద్య కళాశాల ప్రారంభం కానున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో ఖమ్మం వైద్య రంగానికి హబ్ గా నిలువనుంది.ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ రాష్ట్ర మంత్రులచే ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవం, నర్సింగ్ కళాశాల శంఖుస్థాపన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మంత్రుల ప్రవేశం, కళాశాల పరిశీలనలపై సూచనలు చేశారు. మద్దులపల్లి లో నర్సింగ్ కళాశాల స్థలాన్ని పరిశీలించారు. నర్సింగ్ కళాశాలకు 5 ఎకరాలు కేటాయించినట్లు, రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రుల పర్యటనకు అన్ని పనులు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం యూత్ ట్రైనింగ్ సెంటర్ లో నర్సింగ్ కళాశాల తాత్కాలిక నిర్వహణకు భవనాన్ని పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఐటిడిఎ పీవో ప్రతీక్ జైన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# పదికి పది సీట్లు గెలిపించాలి

- ఏఐసిసి అబ్జర్వార్ మహమ్మద్ ఆరిఫ్ నసిం ఖాన్
- ఖమ్మంలో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపిస్తాం
- మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి



ఖమ్మం, సెప్టెంబర్ 13. (మనం న్యూస్) : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పదికి పది స్థానాలు గెలిపించి ఖమ్మంలో కాంగ్రెస్ సత్తా ఏంటో మరొకసారి రుజువు చేయాలని ఏఐసీసీ అబ్జర్వర్, మహారాష్ట్ర మాజీ మంత్రి, మహారాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అరిఫ్ నసీమ్ పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఈ నెల 17న హైదరాబాదులో నిర్వహించనున్న విజయభేరి సభ విజయవంతానికి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ అధ్యక్షతన సత్తుపల్లి ఖమ్మం నియోజక వర్గాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా అగ్రనేతలు సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం గుమ్మం కాంగ్రెస్‌దేనని నిరూపించాలని అన్నారు. అంతా కలిసికట్టుగా ఉండి పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా కృషి చేసి ప్రజాస్వామ్య పాలనను ప్రజలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచి టిఆర్ఎస్లోకి చేరిన నేతలకు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఖమ్మం పార్లమెంట్లో ప్రతి నియోజకవర్గం నుండి 8 నుండి 10,000 మంది చొప్పున విజయభేరి సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి మాట్లాడుతూ..కాంగ్రెస్ కార్యనిర్వాహక కమిటీ సమావేశాలు హైదరాబాద్‌లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ కు రాబోయేవి అన్ని మంచి రోజులే అని అన్నారు. కేసీఆర్ నియంతృత్వ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. వేల ఎకరాల భూముల్ని అమ్ముకున్న కేసిఆర్‌కి భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు రానున్నాయని అన్నారు. ఆంధ్రలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి పైచాచిక ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. విజయమ్మ, షర్మిల దీనిపై నోరు మేదపాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు 17 న హైదరాబాద్ తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే విజయభేరి సభకు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ఓబేదుల్లా కొత్వాల్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు మహ్మద్ జావేద్,ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ శివకుమార్, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా ఖిఇ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,నగర కాంగ్రెస్ నాయకులు ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1న జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయండి

- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13. (మనంప్రతినిధి) : 'కాంస్టిట్యూషన్ అండ్ వుయ్ దపీపుల్' అనే అంశంపై హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ ఒకటవ తేదీన ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్‌లో అత్యధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో జరిగిన సెమినార్ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేడు దేశంలో రాజ్యాంగం పై తీవ్రమైన చర్చ జరుగుతున్నదని, దేశ పురోగతి వైపు ఆ చర్చను మళ్లించాల్సిన అవసరం ఉన్నదని, ఆ బాధ్యతను న్యాయవాదులు తలకెత్తుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం మౌళిక స్వభావానికి, పునాదికి దెబ్బ తగలకుండా కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ ప్రసంగిస్తూ రాజ్యాంగంలోని అదేశిక సూత్రాల అమలుకు న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. 'ఐలు' రాష్ట్ర నాయకుడు జె. శివరాం ప్రసాద్ ప్రసంగిస్తూ న్యాయ వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం పెరిగి పోతున్నదని, ఇది ఖండించాల్సిన విషయం అని అన్నారు.ఈ సమావేశంలో ఐ.ఎ.ఎల్. నాయకుడు వై. ఉదయ్ భాస్కర్, న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అనంతరం కొల్లి సత్యనారాయణను న్యాయవాదులు జి.కె.సంపత్ కుమార్, పసుపులేటి శ్రీనివాస్, సాదిక్ పాషా సన్మానించారు.ఈ సభకు ఐలు కోర్టు కమిటీ కార్యదర్శి కిలారు పురుషోత్తం స్వాగతం పలుకగా, కె.పుల్లయ్య అధ్యక్షత వహించారు. జిల్లా ఆఫీస్ బేరర్ సాదిక్ పాషా వందన సమర్పణ చేశారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- గిరివికాసం, ట్రైకార్ పనులపై కలెక్టర్ సమీక్ష



ఖమ్మం, సెప్టెంబర్ 13. (మనం బ్యూరో) : సంక్షేమ, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో భద్రాచలం ఐటిడిఎ పీవో శ్రీ ప్రతీక్ జైన్‌తో కలిసి గిరివికాసం, ట్రైకార్, ఆర్ టిపి, గిరిజన గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో సీఎం గిరివికాసం క్రింద రూ. 877.86 లక్షల కేటాయింపు జరగగా, ఇప్పటి వరకు రూ. 785.73లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 271 బ్లాకుల్లో విద్యుద్దీకరణ, 224 మోటార్ల మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ట్రైకార్ క్రింద 2020-21 సంవత్సరానికి 451 యూనిట్ల లక్ష్యానికి గాను 417 యూనిట్ల మంజూరు చేసినట్లు, 220 యూనిట్లకు సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. సబ్సిడీ మంజూరయిన యూనిట్ల గ్రౌండింగ్ పూర్తిచేసి, యూసీ సమర్పించాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ కు సమస్యలు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలన్నారు. రూరల్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్లాన్ క్రింద జిల్లాలో 62 యూనిట్ల లక్ష్యం కాగా, 58 మంజూరులు చేసినట్లు, 53 యూనిట్లకు సబ్సిడీ విడుదల చేసినట్లు, 41 యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. మిగులు యూనిట్ల గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 66 ఎస్టీ గ్రామ పంచాయతీలకు నూతన భవనాల మంజూరు చేయగా, 60 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 6 చోట్ల ఇంకనూ ప్రారంభం కానట్లు ఆయన తెలిపారు. స్థల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కాని పక్షంలో మంజూరు రద్దు చేసి, అవసరమయిన వేరే గ్రామ పంచాయతీకి బదలాయించాలని ఆయన అన్నారు. పనుల పూర్తికి రోజువారి పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీఓ విద్యాచందన, జెడ్పిసిఇఓ అప్పారావు, విద్యుత్ ఎస్ఇ ఏ. సురేందర్, ఎఫ్డివోలు, ఎఫ్ఆర్ఓలు, ఎంపిడివోలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన రేగా



కరకగూడెం, సెప్టెంబర్ 13. (మనం న్యూస్): హైదరాబాద్ ప్రగతిభవన్‌లో బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. పినపాక నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వడంతో సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు జెడ్పీ చైర్మన్ మద్దతు

ఇల్లందు, సెప్టెంబర్ 13. (మనం న్యూస్) : అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్‌ల నిరవధిక సమ్మె నేడు మూడవ రోజులో భాగంగా బుధవారం ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో గల ఐ.సీ.డీ.ఎస్ కార్యాలయం నందు గల దీక్షా శిబిరాన్ని నేడు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్. కోరం కనకయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేంతవరకు కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయల అందించడంతో పాటుగా, పెన్షన్, ఉద్యోగ భద్రత,ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షల రూపాయలతో పాటు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం లలిత, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్,పాయం కృష్ణప్రసాద్,మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస రావు, ముక్తి కృష్ణ, కోరం సురేందర్, బానోత్ శారద, కిన్నెర నర్సయ్య, చెన్నూరి శ్రీనివాస్, చెన్నూరి కృష్ణ, ఈది గణేష్, గుగ్లోత్, నాగార్జున, ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్, పాయం ఆంజనేయులు, సప్పిడి ప్రవీణ్, బానోత్, రవి, మధురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



నర్మెట్ట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : పౌష్టికారంతోపాటు యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత దేవి తెలిపారు పోషణ మాసం పౌష్టికాహార వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని బొమ్మకూరు అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికారంతోపాటు అందుబాటులో ఉన్న అన్ని రకాల కూరగాయలను పండ్లను సమద్ధిగా తీసుకోవాలని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు పెరటి తోటలు పెంచుకోవాలని పండించిన కూరగాయలు ఆరోగ్యానికి మంచివని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హిమబిందు, ఉమా, నాగమణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

- జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

కర్నూలు, సెప్టెంబరు 13, మనం న్యూస్ : ఓటర్ల ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం అని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన రాజకీయ పార్టీల ప్రతినిధుల కు తెలియ జేశారు.బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు స్పెషల్ స





మ్మరీ రివిజన్-2024పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం.పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పకడ్బందీగా చేపడుతున్నామని ఒకే కుటుంబంలోని సభ్యులందరూ ఒకే పోలింగ్ బూతులో ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నా మని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు.వివిధ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఓటర్ల పరిశీలన సమయంలో వెరిఫికేషన్ సక్రమముగా చేసేలా చూడాలని, కొంతమంది బిఎల్ఓలు ఓటర్ల ఇంటింటి సర్వేలో ఇండ్ల వద్దకు రావడంలేదని, కొన్ని ప్రాంతాల్లో వలస వెళ్లిన కుటుంబాల ఓట్లను కూడా పరిశీలించాలని, ప్రతి ఓటరు ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కూడా కల్పించాలని, క్షేత్రస్థాయిలో ఓటు హక్కు అవగాహనపై జనసమూహం గల ప్రాం తాల్లో ప్రచారం నిర్వహించాలని, జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఓటర్ల ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహిస్తున్నామని, సక్రమముగా నిర్వహించని వారి వివరాలను ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని, ఇంటింటి సర్వేలో పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, ఓటు నమోదుపై క్షేత్రస్థాయిలో ఇప్పటికే ప్రచారం చేపట్టామని అవసరమైతే ఇంకా ఎక్కువగా ప్రచారం చేపిస్తామని, ప్రతి ఓటరు రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో డిఆర్ఓ కె మధుసూదనరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ జనరల్ సెక్రెటరీ పుల్లారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు ఎల్వి ప్రసాద్, సత్రం రామ కృష్ణ, బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహవర్మ, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లిగుండ్లలో ఉచిత వైద్య శిబిరం



గోనెగండ్ల, సెప్టెంబర్13, (మనం న్యూస్): గోనెగొండ్ల మండల పరదిలోని పిల్లి గుండ్లలో డెంగ్యూ జ్వరములు ఎక్కువగా నమోదు కావడంతో గ్రామంలో వైద్య శిబిరము ఏర్పాటు చేసినట్లు ఇక్కడే డెంగ్యూ కిట్ మరియు మలేరియ కిట్లు ద్వారా జ్వరం వచ్చిన వారందరికి పరిక్షలు చేసినట్లు వైద్యురాలు రుక్సానా తెలిపారు. ఇతర జబ్బులు కూడా పరిక్షలు చేసి మందులు ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో మండల ఎంపిడిఓ మరియు సర్పంచ్ సబ్ యూనిట్ అధికారి సాయి బాబా పిహెచ్ సి సూపర్ వైజర్స్ హనుమంతు పరమేష్ ఏఎన్ ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు తెలిపారు. అలాగే ఎంపిడిఓ, సర్పంచ్ జ్వరము కేసులు ఎక్కువగా ప్రాంతములను పరిశీలించి వాటికి అవసరమైన దోమల మందును పిచికారి చేయనున్నట్లు ఎంపిడిఓ తిలియజేశారు.

## అర్హులైన ప్రతి పేదవారికి పింఛన్లు

- జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామిరెడ్డి



ప్యాపిలి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం నూతనంగా మంజూరైన పింఛన్లను జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో రెండో ఫేస్‌లో భాగంగా మంజూరైన 46 మందికి నూతన పింఛన్ అందిస్తున్నామని, గత ప్రభుత్వం మాదిరిగా జన్మభూమి కమిటీలలో నచ్చిన వాళ్లకు మాత్రమే పింఛన్లు ఇచ్చే వారాని, ఇప్పుడు అర్హులైన ప్రతి పేద వాళ్లందరికీ వాలంటరీల ద్వారా ఒకటవ తేదీ ఉదయం 5 గంటల నుండి పింఛ న్లు అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఏపీ ఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ఈ ఓఆర్డి బాలకృష్ణ, ఈవో శివకుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, రాజా మురళి, జంగం చంద్రశేఖర్, బోరెడి కృష్ణారెడ్డి గండికోట చిన్న రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతా కేంద్రాల స్థాపన

- ఎస్ఎస్‌టి డైరెక్టర్ వి.ఆంజనేయులు



కర్నూలు, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ, కర్నూలు అధ్వర్యంలో, డి.ఇ.ఎ. ఫండ్ - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు సౌజన్యంతో కర్నూలు జిల్లాలో రెండు ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను స్థాపించడమైనది. ఈ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాల ప్రాజెక్ట్ కు జిల్లా నోడల్ ఆఫీసర్‌గా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉంటారు. ప్రతి ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలలో ఇద్దరు కౌన్సిలర్స్ ఉంటారు.వారు వివిధ గ్రామాలలో సామాన్య ప్రజానికానికి బ్యాంకింగ్ పథకాలపై, సామాజిక భద్రతా పథకాలపై, డిజిటల్ బ్యాంకింగ్ పై, ప్రైవేటు ఆర్థిక సంస్థల మోసాలపై, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలపై, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్మన్‌పై అవగాహన కల్పిస్తారు. అంతే కాకుండా బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ విషయంలో, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమద్ధి యోజన,సురక్ష యోజన, జీవన్ జ్యోతి యోజన, ఈ- శ్రం కార్డ్, అభ కార్డ్ వంటి పథకాలను ప్రజలు పొందుటకై అప్లికేషన్ పూర్తి చేయడంలో బ్యాంక్ దగ్గరకు తీసుకెళ్లడంలో మా కౌన్సిలర్స్ సహాయ సహకారాలు చేస్తారు. మా కౌన్సిలర్స్ ఈ సేవలను పూర్తి ఉచితంగా చేస్తారు. ఎలాంటి ఫీజులు చెల్లించవలసిన అవసరం లేదు. సున్నితమైన అంశాలైన బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఏటీఎం కార్డ్ నంబర్లు,ఆధార్ కార్డు నంబర్లు,పిన్ నంబర్లు,ఓటిపి నంబర్లులు మా కౌన్సిలర్స్ అడగరు. మీ దగ్గర ఎలాంటి ఫింగర్ ప్రింట్స్ తీసుకోరు. ఆన్లైన్ బ్యాంకిగ్ మోసాలు జరిగినపుడు ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేస్తారు. ఇన్సూరెన్స్ క్లైమ్‌లు చేసుకోవడంలో సహకరిస్తారు. డిజిటల్ పేమెంట్స్ డేమొన్స్ట్రేషన్‌ను మా కౌన్సిలర్స్ మొబైల్ నుండి చూపిస్తారు. కస్టమర్ మొబైల్ టచ్ చేయరు.మా ఆర్థిక అక్షరా స్యత కేంద్రాల కౌన్సిలర్స్ ఉచితంగా అందించే ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని,ఆర్థిక మోసాలకు గురి కావొద్ద ని, ప్రభుత్వ ఆర్థిక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ వి .ఆంజనేయులు తెలియజేశారు.

## స్కూల్ బస్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి



కర్నూలు, సెప్టెంబరు, 13 మనం న్యూస్ : ప్రవేట్ స్కూల్లో మరియు కాలేజీలలో పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు డిమాండ్ చేశారు స్కూల్ బస్సు వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్దయ్య అధ్యక్షతన స్థానిక హైవే పరిసర ప్రాంతాలలోని కాలేజీలలో స్కూలులలో పనిచేస్తున్న డ్రైవర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రైవేటు స్కూళ్లలో మరియు కాలేజీలలో పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండాలని కోరారు అలాగే పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు డ్రైవర్లు పట్టణ ప్రాంతాలలో పిల్లలను తీసుకుని రావడానికి అనేక ఇబ్బందులు గురికావలసి వస్తుందని ఇరుకు ప్రాంతాలలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు అన్ని సమస్యలు ఎదుర్కొంటున్న డ్రైవర్ల పట్ల యాజమాన్యం కనికరం చూపడం లేదని అన్నారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రాన్స్పోర్ట్ రంగాన్ని సంక్షోభంలోనికి నెట్టవేసిందని అన్నారు రాబోవు కాలంలో సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులు ఎలా ఎదుర్కోవాలో చర్చించుకోవడం కోసం ఈ నెల 16 17 తేదీలలో రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని కోరారు ఆటో వర్కర్స్ యూనియన్ న్యూ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి బి. రాధాకృష్ణ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ రంగం వర్క్ షాప్ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రదర్శన బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరారు ప్రదర్శన బళ్లారి చౌరస్తా నుండి 16వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని అనంతరం ఎస్టీ బీసీ గ్రౌండ్ నందు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ బహిరంగ సభలో ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు లక్ష్మయ్య గారు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ గఫూర్ గారు రాష్ట్ర కార్యదర్శి నరసింహ రావు గారు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మున్సిపల్ పాల్గొంటారని తెలియజేశారు ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు వలి ప్రైవేట్ బస్సు డ్రైవర్స్ యూనియన్ నాయకులు రమణ విజయ్ వాసు శ్రీనివాసులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల గ్రామ స్థాయి నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- టిడిపి అధ్యక్షుడు బి.టి.నాయుడు



కర్నూలు, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును గురించి ప్రజలకు వివరించేందుకు నిన్న జరిగిన ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తతస్థాయి సమావేశం సందర్భంగా పార్టీ నాయకులు మూకుమ్మడిగా ఒకటే తీర్మాణం చేశారు, అదినేత విడుదల అయ్యేంతవరకు పోరాటాలను కొనసాగించేందుకు పార్టీ క్యాడర్కు పిలుపునివ్వడం జరిగిందనీ, ఇందులో భాగంగా ఈ రోజు అన్ని అసెంబ్లీ నియోజకవర్గములలో పార్టీ ఇన్చార్జీలు నిరాహార దీక్షలు మొదలుపెట్టారనీ నియోజకవర్గములలో పూర్తిఅయిన తర్వాత ప్రతి మండలంలో నిరాహారదీక్షలు కొనసాగించి తదుపరి గ్రామస్థాయి నుండి పోరాటాలను ఉదతం చేస్తామనీ జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, యం.యల్.సి. బి.టి.నాయుడు తెలియజేశారు. ఈ రోజు కర్నూలు నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న నిరాహార దీక్షల శిభిరానికి వెళ్లి అక్కడ దీక్షకు పూనుకున్న నాయకులకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. తదుపరి వారు మాట్లాడుతూ శ్రీ నారా చంద్రబాబునాయుడుకి స్కిలెవలప్మెంట్ శాఖకు సంభందించిన కేసులో (నైపుణ్యాభివద్ధి) ఏవిధమైన సంభందం లేదనీ, ఇది కేవలం వై.సి.పి. వారు వేసిన తప్పుడు కేసనీ, వారు చేస్తున్న తప్పుడు ప్రచారం తప్ప మన నాయకుడు ఎలాంటి తప్పు చేయలేదనేది సత్యమనీ ఈ విషయాన్ని ప్రజలందరికి అర్థమయ్యేలా మన పార్టీ క్యాడర్ తెలియజెప్పాలనీ, మన నాయుడుకు విడుదలై త్వరలో ప్రజాక్షేత్రంలోకి వస్తారనీ, ఎలాంటి అద్దైర్యానికి లోనుకాకుండా ఎవరి పరిధిలో వారు పోరాటాలు కొనసాగించాలనీ తెలియజేస్తున్నాను. మోసకారి సైకో జగన్ కేవలం చంద్రబాబుగారిని జైలుకు పంపాలన్న దురుద్దేశంతో చేసిన కుట్రమాత్రమేననీ, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగ యువతకు శిక్షణనివ్వడం, ఉద్యోగవకాశాలు కల్పించిన మన నాయకుని చిత్తశుద్ధిని ఎవరు కాదనలేకున్నారనీ తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు అనుమతించింది అజయ్కల్లంరెడ్డి, కానీ అతనిపై ఎందుకు కేసులు పెట్టలేదనీ ప్రశ్నించారు. గత 22 నెలలుగా విచారణ కొనసాగించినా ఏనాడు కూడా చంద్రబాబు పేరు ప్రస్తావించలేదనీ, అయితే ప్రస్తుతం చంద్రబాబుపై కేసునమోదు చేసి అరెస్టు చేయడమే ఒక పెద్ద కుట్ర అని ఆయన తెలియజేశారు. ఇలాంటి కుట్రలను చేధించడం చంద్రబాబుకి కొత్తకాదనీ, ఈ కేసును వారు చేదించి కడిగిన ముత్యంలా బయ టకు వస్తారనీ, అయితే మనం మాత్రం వారు భయటకు వచ్చేంతవరకు పోరాటాలు కొనసాగించాలనీ మరోసారి తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

- ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిరసన ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 13, (మనం న్యూస్) : మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరిగే పార్లమెంటు సమావేశాల్లోని ఎస్సీల వర్గీకరణ బిల్లు పెట్టాలని నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కేంద్రంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్, నిరసన దీక్షలు ఐదో రోజుకుచేరుకున్నాయి. ఈ నిరసన దీక్షలు నంద్యాల జిల్లా సీనియర్ నాయకులు ప్రేమ రాజు, ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనకం నాగ రాజు వారి ఆధ్వర్యంలో ఎమ్మెస్పీ నంద్యాల జిల్లా కో కన్వీనర్ కోట ప్రభాకర్, ఎంఎస్పి సీనియర్ జిల్లా నాయకులు కొండపోగు నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం లోకివస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తాము అని చెప్పడం జరిగింది .కానీ అధికారంలోకి వచ్చి దాదాపుగా 9 సంవత్సరాల జరిగిన కానీ ఇంతవరకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుండా నీరు స్తున్నారు బాధ్యతగల పదవిలో ఉండి మాదిగలకు హామీ ఇచ్చి మాదిగల ఓట్లతో గెలిచి మాదిగలను మోసం చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం ఇప్పుడు జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకొని తన యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నిరసన దీక్షల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి శీను మాదిగ బుడగ జంగాల జిల్లా నాయకులు జమ్మన్న, ఎమ్మార్పీఎస్ పాములపాడు మండల కో కన్వీనర్ బోలెద్దూ మోహన్, మాదిగ మిడుతూరు మండల ఎంఎస్పి కన్వీనర్ వెంకటరమణ, కొత్తపల్లి మండల ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు కనక నాగన్న ఎంఎస్పి తాలూకా నాయకులు బొరెల్లి శేషన్న మాదిగ ఎస్ వెంకటేశ్వర్లు మాదిగ బొందెల వెంకటేశ్వర్లు నందికొట్కూరు పట్టణ అధ్యక్షుడు విక్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పిఎం ఈ ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆకస్మిక తనిఖీ తహసిల్దార్ బి.పుల్లయ్య యాదవ్



జూపాడు బంగ్లా సెప్టెంబర్ 13 (మనం న్యూస్) : మండల పరిధిలోని తర్తూర్ గ్రామ సచివాలయాన్ని బుధవారం జూ పాడు బంగ్లా మండలం తాసిల్దార్ బి పుల్లయ్య యాదవ్ పరిశీలించడం జరిగింది తాసిల్దార్ సచివాలయాన్ని తనిఖీ చేసే సమయంలో గ్రామ రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ నాయుడు సచివాలయ సిబ్బంది కొందరు సమయానికి హాజరు కాలేదని అందుకు వారిపై తాసిల్దార్ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది ఇకనుంచి తప్పనిసరిగా ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి సచివాలయంలో హాజరై గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని సర్టిఫికెట్స్ కానీ సేవలు కానీ అందివ్వాలని ఆదేశించడం జరిగినది.

## జూపాడు బంగ్లా ఏవోగా బాధ్యతలు స్వీకరించిన నూర్జహా

జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 13, (మనం న్యూస్ ): జూపాడుబంగ్లా మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏవోగా నూర్జహా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మైనార్టీ శాఖలో ఏవో గా విధులు నిర్వహిస్తూ బదిలీపై జూపాడుబంగ్లా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా విధులు నిర్వహిస్తానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ ఎంపీపీ పి సువర్ణమ్మ కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వై ఎస్ ఆర్ పింఛన్ కానుక :సర్పంచ్ గొల్ల మాధవి



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 13, (మనం న్యూస్) : అర్హత ఉన్న ప్రతి పేదవాడికి వైయస్సార్ పింఛను కానుక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్న మంజూరు చేస్తున్నారని భాస్కరాపురం గ్రామ సర్పంచ్ గొల్ల మాధవి పేర్కొన్నారు. జూపాడుబంగ్లా మండల పరిధిలోని భాస్కరాపురం గ్రామంలో నూతనంగా మంజూరైన వైయస్సార్ పింఛన్ కానుక సొమ్మును గ్రామ వాలంటీర్ల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గొల్ల మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలిస్తున్నారన్నారు. నేడు రాష్ట్ర ంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క పేదవారికి వైయస్సార్ పింఛను కానుక అందజేస్తుండడం మా గ్రామంలో నూతనంగా మంజూరైన వైయస్సార్ పెంచి పింఛన్ కానుక పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు నిర్మల, రమ్య పూజిత, సుబాషిణి, రమేష్, మోక్షేశ్వరుడు, కోటేశ్వరుడు, ఆంజనేయులు, వైకాపా నాయకుడు గొల్ల గోవిందు, వార్డు మెంబర్ స్వామన్న, పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

- రూ.1.69 కోట్ల అభివద్ధి పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న మేయర్ బి.వై. రామయ్య, ఎంపీ సంజీవ్, ఎమ్మెల్యే సుధాకర్



కర్నూలు, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : నగర ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మేయర్ బి.వై. రామయ్య పేర్కొన్నారు. బుధవారం కోడుమూరు నియోజకవర్గ పరిధిలో రూ.1.69 కోట్లతో వివిధ అభివద్ధి పనులకు ఎంపి సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌లతో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. 38వ వార్డులో రూ.49.34 లక్షలతో పార్కు, సామూహిక మరుగుదొడ్లు, 39వ వార్డులో రూ.45 లక్షలతో, 40వ వార్డులో రూ.75 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు విక్రమసింహా రెడ్డి, సాంబశివరావు, ఎస్.ఈ. వేణుగోపాల్, ఏ.ఈ.లు శేషసాయి, షాకీర్, డిఈఈ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక భద్రతకు బీమా తప్పనిసరి

కర్నూలు, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : ఆర్థిక భద్రత కోసం బీమా ఒక కీలకమైన అంశమని 71 శాతం మంది బీమా చేయని భారతీ యులు భావిస్తున్నారు. ఎస్‌బిఐ లైఫ్ 'ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ 3.0' పేరిట నివేదికలను విడుదల చేసింది. ఎస్‌బిఐ లైఫ్ నాలెడ్జ్ భాగస్వామి- డెలాయిట్ సహకారంతో ఈ అధ్యయనాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 41 నగరాల్లోని 5వేల మందితో సర్వే చేసింది. సర్వే నివేదికను లైఫ్ ఇన్సూ రెన్స్ ఎండి మరియు సీఈఓ మహేష్ కుమార్ శర్మ వెల్ల డించారు. దీని ప్రకారం 80 శాతం మంది వినియోగ దారులు బీమా అనేది ఆర్థిక భద్రతను సాధించడానికి కీలకమైన సాధనంగా భావిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో 47 శాతంబీమా చేయించుకున్న వ్యక్తులు తమ ఇన్సూరెన్స్ పాలసీని సరెండర్ చేశారని చెప్పారు.వైద్య ఖర్చుల పెరుగుదల, పెరుగుతున్న జీవన వ్యయంపై వినియోగదారుల ప్రధాన ఆందోళనగా ఉంది. 41 శాతం మంది 'ద్వితీయ ఆదాయం' కలిగి ఉండటం ఆర్థిక రక్షణ ని బలోపేతం చేయగలదని పేర్కొన్నారు.ప్రజలకు జ్ఞానం, సాధనాల పరిష్కారాలతో వారి ఆర్థిక పునాదులను బలోపేతం చేయడం, అనిశ్చిత ప్రపంచంలో వారికి మనశ్శాంతిని నిర్ధా రించడం తమ లక్ష్యమని సౌమ్య ద్వివేడి అన్నారు.

# ప్రభుత్వ పథకాలలో నాయకుల జోక్యం లేకుండా చూడాలి



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అధికారులు చొరువతీసుకోవాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా అధ్యక్షుడు డేవిడ్ కూమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గృహలక్ష్మి పథకంలో అర్హత పొందినవారందరికి, ఆ పథకాన్ని వర్తింప జేయాలని, పేదల కొరకు అమలు చేస్తున్న పథకాలను అనర్హలకు ఇవ్వడంతో నిజమైన పేదలు, పేదలుగానే మిగిలి పోతున్నారని, దీని వల్ల గ్రామాలలో ఘర్షణలు సంభవించవచ్చునని పేర్కొన్నారు. అలాగే దళితబంధు, బీసి బంధు వంటి పథకాలలో నిజమైన లబ్ధిదారులకు మంజురుఅయ్యేవిధంగా సంబంధిత అధికారులు చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గంట నాగయ్య, సైదులు, శంకర్, నవీన్, వెంకట్‌రెడ్డి, మధు, దశరథ, సయ్యద్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎస్వీ డీగ్రీ కళాశాలను ప్రభుత్వ కళాశాలగా మార్చాలి శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ డీగ్రీ కళాశాలను ప్రభుత్వ కళాశాలగా మార్చాలని పిసిఎస్‌యు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు పోలెబోయిన కిరణ్ మాట్లాడుతూ ఈ కళాశాల 1971లో ప్రారంభమైందని, ఇప్పటికి ఎయిడెడ్ కళాశాలగానే ఉండటం వల్ల ఎంతో దూరం నుండి ఇక్కడికి డీగ్రీ చదివేందుకు ఇందులో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని పెట్టడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర నష్టం జరుగుతుందని, పేద బడుగుబలహీన వర్గాల విద్యార్థులు ఆ ఫీజులు కట్టలేని పరిస్థితిలో చదువును పక్కకు పెడుతున్నారని, గ్రామీణ ప్రాంతాల నుండి ఇక్కడి చదువుకోడానికి వస్తున్న విద్యార్థుల ఇబ్బందిని చూసైనా ప్రభుత్వ కళాశాలగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు పుల్లురి సింహద్రి, పిడమర్తి భరత్, షేక్ రహీం, కపాసాటి విష్ణు, తేజ, భాస్కర్, ధరావత్ తనుష్, రేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలి

- ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 13, మనం న్యూస్: 18సంవత్సరాలు నిండిన యువతియువకులందరూ తప్పనిసరిగా ఓటుహక్కుకు నమోదు చేసుకోవాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఓటర్ల జాబితాలో మరణించిన వారిపేర్లను తొలిగించుట, కొత్త ఓటర్ల దరఖాస్తు స్వీకరణ, ఆడ్రస్ మారినవారి వివరాలు సేకరించి వారి పాత అడ్రస్‌లో ఓటు హక్కు తొలగించి ఉన్నచోటకు మార్చుట తదితర అంశాలపై బీఎల్‌వోలకు అవగాహణ కల్పించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితాతో మార్పులుచేర్పుల పై ప్రజలకు అవగాహణ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, ఎలక్షన్ డిటి కమలాకర్, వివిధ పార్టీల నాయకులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణమాస ఉత్సవాలు



గరిడేపల్లి, సెప్టెంబర్ 13, మనంన్యూస్ః మండల పరిధిలోని కీతవారిగూడెం, వెలిదండ గ్రామాలలో పోషణ మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపి పెండెం సుజాత శ్రీనివాస్ హజరై మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ, సెంటర్ పరిధిలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పారద ర్శకంగా నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలు నిర్వహించి గర్భిణీ, బాలింతలకు, చిన్నారులకు సరైన పౌష్ఠికాహారం అందిస్తున్నాయ న్నారు. ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి మాట్లాడుతూ పోషకాహారం లోపం లేకోకుండా సెప్టెంబర్ మొత్తం ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో పోషణలోపం నివారణ కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రక్తహీనత లేని సమాజం కోసం సరైన పోషకాహారం తీసుకోవాలని కిషోర బాలికలకు, గర్భిణీ బాలింతలకు, చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదోని పద్మ, బోయిళ్ళ జోజమ్మ, సూపర్‌వైజర్ నాగరాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

## బోధన సామాగ్రితో మెరుగైన విద్యాబోధన



సూర్యాపేట, సెప్టెంబర్ 13, మనం ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్, లెర్నింగ్ మెటిరీయల్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన కార్యాక్రమంలో పాల్గొ నివ మాట్లాడుతూ జిల్లాలోని సర్కార్ పాఠశాలలో సమర్ధవంతమైన విద్యను అందించడం జరుగుతుందని, ప్రదర్శనలో 21 బోధన సామాగ్రిలో యాడ్‌క్రాఫ్ట్ ఏజెన్సీల ద్వారా 8 సామాగ్రిని ఎంపిక చేసిన వాటిని తయారు చేయించి జిల్లాలోని ఆంగ్లం, తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలకు అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సృజ న్మకతతో పాటు మేథోశక్తి ఎంతో పెరుగుతుందని తెలిపారు. సమాగ్రిని తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ నెల 17న తెలం గాణ జాతీయ సమైఖ్యత దినోత్సవం రోజున మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా పంతుళ్లకు సన్మానంతో పాటు, నగదు బహుమతిని అందజే స్తామని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన సామాగ్రిని తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్, డీఈఓ ఆశోక్, డిటిఓ శంకర్, రితిక అగర్వాల్, ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ జ్యోతి పద్మ, తదితరులు పాల్గోన్నారు.

## వామ పక్షాల ఆధ్వర్యంలో సాయుధపోరాట వేడుకలు



తిరుమలగిరి, సెప్టెంబర్ 13, మనం న్యూస్: సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటినుండి 75 సంవత్సరాలు కావోస్తున్న సందర్భంలో ప్రతి ఏడాది సెప్టెంబర్ 11 నుండి 17 వరకు కమ్యూనిస్టు పార్టీలు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ స్వాముల చేతిలో ఉన్న భూములను పోరాడి పేద ప్రజలకు పంపిణి చేసిన ఘనత ఎర్ర జెండాలదని, 10 లక్షల ఎకరాలు నిరుపేదలకు అందిచామని, అలాంటి మహనీయుల పోరాట చరిత్ర నేటి యువతకు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో సాయుదపోరాట చరిత్రను పెట్టాలన్నారు. బిజేపి సాయుధపోరాటానికి మతం రంగు పులిమి హొందు ముస్లిం మధ్య జరిగిన ఘర్షణగా చూపిస్తున్నారని, నిజాం ప్రభువు రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఎందరో అమరలైనారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు గుమ్మడెల్లి ఉప్పలయ్య, కడారి లింగయ్య, ఎర్రగట్టు రాజాలు, శ్రీకాంత్, యాదగిరి, కొలిశెట్టి యాదగిరి, కడెం లింగయ్య, అబ్రహం, సోమయ్య, రాములు, పోతురాజు, వెంకటయ్య, బిక్షమయ్యాచారి, రాజ్‌కూమార్, నాగార్జున, ఇక్బాల్, నాగులు, ఫాయాజ్, సత్తెయ్య, ఉప్పలయ్య, మల్లయ్య, గట్టయ్య, రామాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల మహాధర్నా విజయవంతం చేయాలి



గరిడేపల్లి, సెప్టెంబర్ 13, మనంన్యూస్ః కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహధర్నా పోస్టర్‌ను మండల పరిధిలోని కీతవారిగూడెం అమరవీరుల భవనంలో కల్లుగీత కార్మికులత జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల మంది కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని,తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాధం జరిగి వందలాదిమంది చనిపోవడం జరుగుతుందన్నారు. వీరి ప్రమాధ నివారణ చర్యలు తీసుకోవాలని సేఫ్టి మోకులు ఇవ్వాలని, సభ్యులందరికి ద్విచక్ర వాహానాలు ఇవ్వాలని,బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికల మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని తదితర 18డిమాండ్ల పరిష్కారం చేయాలన్నారు. హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీతకార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య, తండ రమేష్, నోములు వెంకన్న, బోల్లెపల్లి శ్రీనివాస్, బోడ సైదులు, యరగాని వెంకటేశ్వర్లు, అంజయ్య, దొంతగాని లక్ష్మయ్య, పెండెం ధనమూర్తి, నర్సింగ్ ఎల్లయ్య, నర్సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తుంటి ఆపరేషన్ విజయవంతం



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 13, మనం న్యూస్: సంక్లిష్టమైన తుంటి శస్త్ర చికిత్సను విజయంతంగా నిర్వహించామని హెల్తీపై ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. బుధవారం తుంటి శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో బాధితుడిని డిశ్చార్జ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. బాధితుడు జనగాం జిల్లా దేవరుప్పల మండల కేంద్రానికి చెందిన కడారి నరసింహారెడ్డికి వయోభారంతో పాటు బిపి, షుగర్, థైరాయిడ్ సమస్యలతో దీర్ఘకాలం నుండి తుంటి అరుగుదలతో బాధపడుతు అనేక ఆసుపత్రులను తిరిగిన ఫలితం లేకపోవడంతో హెల్తీపై ఆసుపత్రికి వచ్చారని, ఇక్కడి డాక్టర్లు అన్ని పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సను విజయవంతం చేయడంతో ఎంతో సంతోషంతో కీళ్ల మార్పిడి నిపుణులు డా. హరికష్ణ, డా. విక్రమ్, డా. గిరిధర్‌నాయక్, సిబ్బందికి ఆసుపత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 13, మనంన్యూస్: పట్టణంలోని ఓ ఆసుపత్రిలో మహిళకు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగాబుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్ డోనర్ దగ్గుపాటి రమేష్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదా నం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు రమేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 1795 పెండింగ్ కేసుల పరిష్కారం

- పోలీస్ పని విభాగాల (ఫంక్షన్ వర్టికల్) నిర్వహణలో జిల్లా పోలీస్ ప్రథమ స్థానం



సూర్యాపేట, సెప్టెంబర్ 13, (మనం న్యూస్): జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 17935 కేసులను పరిష్కారించామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం పోలీస్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమంకు ముందు పదిహేను రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కేసులను గుర్తించి విభజించి, ఖచ్చితమైన ప్రణాళికతో పెద్ద మొత్తంలో కేసులను పరిష్కరించాలన్నారు. పోలీస్ విభాగాల నిర్వహణలో మరోసారి ప్రతిభ చూపిన సూర్యాపేట జిల్లా పోలీస్‌లను డీజీపి అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలీసు పనికి బాగాలు ఫంక్షనల్ వర్టికల్స్ నందు జిల్లా పోలీస్‌శాఖ 9పని విభాగాలలలో రాష్ట్రంలో కష్టపత్రి విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. డీసీఆర్‌బి డీఎస్పీ రవికి డీజీపీకార్యాలయం నుండి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, మహేష్, నాగార్జున, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు శివశంకర్, రామలింగారెడ్డి, వీరరాఘవులు, రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, అశోక్, బ్రహ్మ మురారి, రాము, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

తిరుమలగిరి, సెప్టెంబర్13, (మనం న్యూస్): రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని భాజాపా జిల్లా అధ్యక్షులు బొబ్బ బాగ్యారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఆరాచక పాలన నడుతుందని, ప్రజాస్వామ్య స్పూర్తి దెబ్బతింటుదని అన్నారు. జిల్లాలో నాలుగు అసెంబ్లీలో బీజేపీ అభ్యర్దులు విజయ బావుటా ఎగరవేస్తారన్నారు. కాషాయ జండా ఎగురుతుందన్నారు. 14న తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం జరుగుతుందని ఈకార్యక్రమాన్ని బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, బీజేపీ రాష్ట ఎన్నికల కమిటీ ఛైర్మన్ ఈటేల రాజేందర్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఏ సంకినేని వెంకటేశ్వర్‌రావు, బూర నర్సయ్యగౌడ్, కపిలవాయి దిలీప్‌కుమార్‌లు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి కడియం రామచంద్రయ్య, అక్కిరాజు, యశ్వంతు, జి. వీరబాబు, పత్తిపాటి విజయ్, మస్తాన్‌రెడ్డి, వై. దీన్‌దయాల ఎం. యాదగిరి, వేల్పుల బంగారుస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవెంట్స్‌కు హాజరు కండి

- ఆగష్టు 25 వ తేది నుండి ఇప్పటి వరకు హాజరు కాని అభ్యర్థులకు ముఖ్య గమనిక
- డిఐజి సెంథిల్ కుమార్ ఐపియస్



కర్నూలు, సెప్టెంబరు,13, మనం న్యూస్ : నేటి నుండి సెప్టంబర్ 22 వ తేది మధ్యలో వీలైన రోజులలో ఎప్పుడైనా ఎస్సై అభ్యర్థులు ఈవెంట్స్‌కు హాజరు కావచ్చు. నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు 2 వ బెటాలియన్ లో 2023 ఆగష్టు 25 వ తేది నుండి దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి. ఆగష్టు 25 వ తేధి నుండి ఇప్పటి వరకు దేహదారుఢ్య పరీక్షలకు హాజరు కాని అభ్యర్థులు నేటి నుండి (సెప్టంబర్ 14 వ తేది) సెప్టెంబర్ 22 వ తేది వరకు వీలైన రోజులలో దేహదారుఢ్య పరీక్షలకు ఎస్సై అభ్యర్థులు ఎప్పుడైన హాజరు కావచ్చు అని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 4 వ తేది సోమవారం జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షల్ని సెప్టెంబరు 21 తేదికి, సెప్టెంబర్ 5వ తేది (మంగళవారం) జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షల్ని సెప్టెంబరు 22 వ తేదికి వాయిదా వేసిన విషయం అందరికి తెలిసిన విషయమే. ఈ రెండు రోజులలో వర్షం కారణంగా దేహదారుఢ్య పరీక్షలు వాయిదా పడ్డాయి. వర్షం కారణంగా రాని అభ్యర్థులు కూడా నేటి నుండి (సెప్టంబర్ 14 వ తేది) సెప్టంబర్ 22 తేది లోపల ఎప్పుడైనా ఎస్సై అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు హాజరు కావచ్చు అని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ తెలిపారు.

## ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి, సెప్టెంబర్ 13, మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమమంలో మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమణారెడ్డి, ఎంపిడిఓ ఉమేష్, సిహెచ్ఓ బిచ్చు నాయక్, కౌన్సిలర్ రేణుక, ఆరోగ్య సిబ్బంది, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గోన్నారు.

## మామిడి గోపయ్య మృతికి సంతాపం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 13, మనం న్యూస్: మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి గోపయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందగా, మృత దేహాన్ని స్థానిక ఎంపిపి నెమ్మాది బిక్షం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆనంద్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి రేవతి, పరందాములు, వెంకన్న, నాగార్జున, సత్తనారాయణ, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గోన్నారు.

## హిజ్రాలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

సూర్యాపేట, సెప్టెంబర్ 13, మనం ప్రతినిధి: హిజ్రాలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతిఒక్క ట్రాన్స్ జెండర్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కులేని వారు నమోదు చేసుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అవకాశాలు, కల్పించిందని, ట్రాన్స్ జెండర్‌ల కోసం షెల్టర్‌లను ఏర్పాటు చేయడం కొరకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. అనంతరం వారికి ఓటు హక్కు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈఓ సురేష్, జ్యోతి పద్మ తదితరులు పాల్గోన్నారు.

## క్రీడలు మానసిక శారీరక వికాసానికి తోడ్పడతాయి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 13, మనం న్యూస్: క్రీడలు విద్యార్థులకు మానసిక, శారీరక వికాసాన్ని పెంపొందిస్తుందని ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఎస్జీఎఫ్ పాఠశాలల క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు నిర్వహించే ఆటలకు విద్యార్థులు పాల్గోనాలని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరెకంటి రవి, సర్పంచ్ మీసాల రమణ, శ్రీనివాస్ మైసయ్య, ఆశోక్, శ్రీలత, విజయలక్ష్మి, తదితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్దీకరించాలి

పెన్‌పహాడ్, సె ప్టెబర్ 13, (మనం న్యూస్): రాష్ట్ర ప్ర భుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే క్రమబద్దీ కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగు కృష్ణ అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం యూనియన్ జిల్లా కన్వీనర్ భా స్కరమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరి ష త్ కార్యాలయంలో ముందు చేపట్టిన దీక్ష మూడో రోజుకు చేరుకో వడంతో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులంతా దళిత బహు జనులేనని పేర్కొన్నారు.

# అదే జరిగితే మూడోసారి భారత్-పాక్ మ్యాచ్ కన్ఫార్మ్!

## సమీకరణాలు ఎలా ఉన్నాయంటే?




ప్రతిష్ఠాత్మకమైన ఆసియా కప్‌లో ఇండోపాక్ మ్యాచ్ టోర్నీకే హైలైట్‌గా నిలిచింది. ఈ టోర్నీలో ఇరుజట్లు ఇప్పటికే రెండుసార్లు తలపడగా.. మొదటిది వర్షం కారణంగా రద్దైంది. రెండో పోరులో భారత్ ఘన విజయం సాధించింది. అయితే అన్నీ అనుకున్నట్లు జరిగితే టోర్నీలో మూడోసారి దాయాదుల పోరు కన్ఫార్మ్. అది ఎలాగంటే భారత్ - పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉన్న క్రేజే వేరు. ఈ ఇరు జట్ల మధ్య పోరు అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులంతా టీవీలకు అతుక్కుపోతారు. అయితే ప్రస్తుతం2023 ఆసియా కప్‌లో ఇప్పటికే భారత్-పాకిస్థాన్ జట్లు రెండు సార్లు తలపడిన సంగతి తెలిసిందే. అయితే లీగ్ దశలో వర్షం కారణంగా మ్యాచ్ రద్దవ్వగా.. సూపర్ 4 మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం సాధించింది. దీంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ తెగ సంబరాలు చేసుకున్నారు. ఇక శ్రీలంకపై విజయంతో టోర్నీలో ఫైనల్ బెర్తును కూడా ఖరారు చేసుకుంది భారత్. అయితే టీమ్‌ఇండియా.. మూడోసారి కూడా పాక్‌ను ఢీ కొట్టే ఛాన్స్ ఉంది. అదెలాగంటే తెలుసుకుందాం..

సూపర్ 4 దశలో రెండు వరుస విజయాలతో భారత్ 4 పాయింట్లతో టాప్‌లో ఉంది. శ్రీలంక, పాకిస్థాన్ రెండేసి మ్యాచ్‌లు ఆడి.. ఒక్కొక్కటి నెగ్గి వరుసగా రెండు మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇక రెండు మ్యాచ్‌లు ఓడిన బంగ్లాదేశ్.. టోర్నీ నుంచి ఇప్పటికే నిష్క్రమించింది. అయితే సూపర్ 4లో తరువాతి మ్యాచ్ పాకిస్థాన్-శ్రీలంక మధ్య సెప్టెంబర్ 14న గురువారం జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌లో భారత్‌ను ఢీ కొడుతుంది.

ఒకవేళ ఈ మ్యాచ్ వర్షం కారణంగా రద్దైతే.. పాకిస్థాన్‌కు ఎదురుదెబ్బ తగులుతుంది. ఎందుకంటే మ్యాచ్ రద్దైతే ఇరు జట్లకు చెరో పాయింట్ దక్కుతుంది. అలా జరిగితే 3 పాయింట్లతో ఇరు జట్లు సమానంగా ఉంటాయి. కానీ పాక్ కంటే ఎక్కువ రన్‌రేట్ ఉన్న కారణంగా శ్రీలంక తుదిపోరుకు అర్హత సాధిస్తుంది. అందుకే పాకిస్థాన్ ఫైనల్ చేరాలంటే.. కచ్చితంగా మ్యాచ్ జరిగి శ్రీలంకపై నెగ్గాలి. అదే జరిగితే ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో ముచ్చటగా మూడోసారి ఇండోపాక్ మ్యాచ్‌ను చూడవచ్చని ఇరుదేశాల క్రికెట్ ఫ్యాన్స్ ఆశతో ఎదురు చూస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# గిల్ ప్లేస్ నో ఛేంజ్.. మెరుగైన రోహిత్.. కోహ్లీ సెంచరీ కొట్టినా డౌన్

ఐసీసీ తాజాగా వన్డే ర్యాంకింగ్స్ విడుదల చేసింది. బ్యాటింగ్ విభాగంలో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ టాప్‌లో ఉండగా.. టాప్ 10లో ఎంతమంది టీమ్‌ఇండియా ప్లేయర్లు ఉన్నారంటే. ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్) బుధవారం వన్డే ర్యాంకింగ్స్ విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ 863 పాయింట్లతో టాప్‌లోనే కొనసాగుతున్నాడు. భారత యువ సంచలనం శుభ్‌మన్ గిల్ (759 పాయింట్లు) తన రెండో స్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. ఇక టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. ఒక స్థానాన్ని మెరుగుపర్చుకొని 707 పాయింట్లతో తొమ్మిదో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (715 పాయింట్లు).. ఒక ప్లేస్ పడిపోయి ఎనిమిదో స్థానంలో ఉన్నాడు.

# 15 ఫోర్లు, 9 సిక్స్‌లతో బెన్‌స్టోక్స్ ఊచకోత..



## డబుల్ సెంచరీ జస్ట్ మిస్!

ఇటీవల వన్డే రిటైర్మెంట్‌పై యూటర్న్ తీసుకున్న ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్.. ఇప్పుడు వన్డే ప్రపంచకప్ ముంగిట అదిరిపోయే ప్రదర్శన చేశాడు. రిటైర్మెంట్ నిర్ణయం వెనక్కి తీసుకున్న తర్వాత ఆడిన తొలి వన్డేలో.. మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అయితే త్రుటిలో డబుల్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. న్యూజిలాండ్తో జరుగుతున్న నాలుగు వన్డేల సిరీస్లో భాగంగా మూడో వన్డే ఆడిన బెన్‌స్టోక్స్ 124 బంతుల్లో 15 ఫోర్లు, 9 సిక్సుల సాయంతో 182 పరుగులు చేశాడు. కివీస్ బౌలర్లను ఊచకోత కోశాడు. బౌండరీలు బాదేస్తూ న్యూజిలాండ్ బౌలర్లకు చెమటలు పట్టించాడు. ఈ క్రమంలోనే వన్డేల్లో ఇంగ్లాండ్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ప్లేయర్‌గా ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. గతంలో ఈ రికార్డు జేసన్‌రాయ్ (180) పేరిట ఉండేది. అయితే ఇప్పుడు దాన్ని స్టోక్స్ అధిగమించాడు. డబుల్ సెంచరీ జస్ట్ మిస్.. డబుల్ సెంచరీ దిశగా సాగుతున్న స్టోక్స్ను 45 ఓవర్లో బెన్ లిస్టర్ ఔట్ చేశాడు. దీంతో స్టోక్స్ ఇన్నింగ్స్‌కు తెర పడింది. ఇక ఈ మ్యాచ్‌లో బెన్‌స్టోక్స్ ధనాధన్ ఇన్నింగ్స్‌కు డేవిడ్ మలన్ (96; 95 బంతుల్లో) ఇన్నింగ్స్ తోడు కావడంతో ఇంగ్లాండ్ జట్టు.. 48.1 ఓవర్లలో 368 పరుగులకు ఆలౌట్ అయింది. స్టోక్స్ ఆరో వికెట్గా వెనుదిరిగాడు. అయితే ఆ సమయానికి ఇంగ్లాండ్ 348 పరుగులు చేసింది. ఇక స్టోక్స్ ఔట్ అవ్వగానే.. ఇంగ్లాండ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ (5/51) మెరవగా.. బెన్ లిస్టర్ 3, ఫెర్గూసన్, గ్లెన్ ఫిలిప్స్ ఒక్కో వికెట్ తీశారు. ఈ స్కోర్‌తో ఇంగ్లాండ్ జట్టు ఓ రికార్డును అందుకుంది. పురుషుల వన్డే క్రికెట్లో ఆల్ ఔట్ అయి అత్యధిక స్కోరు (368) చేసిన రెండో జట్టుగా నిలిచింది. 2019లో ఇంగ్లాండ్‌పై వెస్టిండీస్ 389 పరుగులకు ఆలౌట్ అయింది.

# కోహ్లీ ఖాతాలో మరో అత్యంత అరుదైన రికార్డ్..




2.0లో విజృంభిస్తున్న టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అదేంటంటే? టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అంటేనే ఓ పరుగుల ప్రవాహం. ఏ దేశంలో ఆడినా.. పిచ్ ఎలాంటిదైనా.. అవత లున్నది ఎలాంటి బౌలరైనా.. క్రీజులో అడుగు పెడితే పరుగుల వరద పారాల్సిందే. అయితే ఆ మధ్యలో కొంతకాలం ఫామ్‌లో లేక ఇబ్బంది పడిన అతడు.. ప్రస్తుతం తన 2.0లో విశ్వ రూపం చూపిస్తున్నాడు. పరుగుల వరద పారిస్తూ.. సెంచరీల మోత మోగిస్తున్నాడు. ఇటీవలే కెరీర్‌లో 77వ అంతర్జాతీయ సంచరీ అందుకున్న అతడు.. ఈ క్రమంలోనే తాజాగా ప్రపంచ క్రికెట్లో మరో అత్యంత అరుదైన ఘనతను సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్లో అన్ని ఫార్మాట్లు కలిపి 300 విజయాల్లో భాగమైన ఆరో క్రికెటర్గా రికార్డుకు ఎక్కాడు. ఆసియా కప్ 2023లో భాగంగా సెప్టెంబర్ 12 జరిగిన సూపర్ 4 మ్యాచ్లో శ్రీలంకపై టీమ్‌ఇండియా విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ విజయంతోనే విరాట్.. ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. ప్రపంచ క్రికెట్లో కింగ్ కోహ్లీ కన్నా ముందు కేవలం ఐదుగురు క్రికెటర్లు మాత్రమే ఈ ఫీట్‌ను సాధించారు. ఈ లిస్ట్‌లో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అత్యధికంగా 377 విజయాల్లో భాగస్వామ్యమయ్యాడు. ఆ తర్వాత శ్రీలంక లెజెండరీ ప్లేయర్ మహేళ జయవర్దనే 336, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ 307, దక్షిణాఫ్రికా ఆల్టైమ్ గ్రేట్ జాక్ కల్లిస్ 305, లంక దిగ్గజ ఆటగాడు కుమార సంగక్కర 305 వరుసగా ఉన్నారు. ప్రస్తుతం ఈ ఆసియా కప్‌లో కోహ్లీ ప్రదర్శన బాగానే ఉంది. ఇప్పటివరకు మూడు మ్యాచులు ఆడిన అతడు .. తన మొదటి మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 4 పరుగులు చేసి నిరాశపరచగా.. తర్వాతి మ్యాచ్‌లో అదే పాకిస్థాన్‌పై 122 సెంచరీతో పలు రికార్డులు తన ఖాతాలో వేసుకున్నాడు. కానీ అనంతరం లంకతో జరిగిన మ్యాచ్‌లో 3 పరుగులు మాత్రమే చేసి నిరాశ పరిచాడు.




మనం సినిమా manamcinema

# సిద్దుతో రొమాన్స్ చేయనున్న వైష్ణవి ?

యువ నటుడు జొన్నలగడ్డ ప్రస్తుతం మల్లిక్ రామ్ దర్శకత్వంలో డీజే టిల్లు స్క్వేర్ మూవీ చేస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 6న విడుదల కానుంది. అయితే దీని అనంతరం బొమ్మరిల్లు భాస్కర్‌తో ఒక మూవీ చేయడానికి సిద్ధం అయ్యారు సిద్దు జొన్నలగడ్డ. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందనున్న ఈ మూవీ త్వరలో ప్రారంభం కానుండగా ఇందులో సిద్దుకి జోడీగా బేబీ మూవీ ఫేమ్ వైష్ణవి చైతన్య నటించనున్నారు అనేది లేటెస్ట్ టాలీవుడ్ బజ్. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ గ్రాండ్‌గా నిర్మించనున్న ఈ మూవీ యొక్క అఫీషియల్ అనౌన్స్‌మెంట్ అతి త్వరలో రానుంది. అదే సమయంలో మూవీ లోని నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు కూడా వెల్లడి కానున్నాయి.



# త్రిష నెక్స్ట్ మూవీ అప్డేట్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో కలిసి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లియోలో సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ నటిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. తన తదుపరి చిత్రం లేటెస్ట్ అప్డేట్ ఇక్కడ ఉంది. లియో కంటే ముందు, త్రిష ది రోడ్‌లో కనిపించనుంది. ఇది రివెంజ్ డ్రామాగా తెరకెక్కుతోంది. అక్టోబర్ 6, 2023న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రం నుండి మొదటి సింగిల్‌ను సెప్టెంబర్ 14, 2023న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ప్రోమోను ఆవిష్కరించారు. అరుణ్ వసీగరన్ రచన మరియు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో డ్యాన్సింగ్ రోజ్‌గా పేరుగాంచిన షబీర్ కీలక పాత్రలో నటించారు. ఎఎఎ సినిమా నిర్మించిన ఈ చిత్రానికి సామ్ సిఎస్ సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు.



# స్టార్ హీరో కుమారుడి సినిమాలో సాయిపల్లవి..

## బాలీవుడ్ ఎంట్రీ ఫిక్సయినట్టేనా..?

అందం, అభినయం, డ్యాన్స్.. ఇలా జోనర్ ఏదైనా ఆ పాత్రలో జీవించేసే టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది సాయిపల్లవి. సిల్వర్ స్క్రీన్‌పై అచ్చ తెలుగు అమ్మాయిలా మెరిసిపోతూ ఫిదా సినిమాతో ప్రేక్షకులను ఫిదా చేసింది. మలయాళం, తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ.. బిజీగా ఉన్న సాయిపల్లవి బాలీవుడ్ ఎంట్రీకి సంబంధించిన గతంలో చాలా వార్తలు తెరపైకి రాగా.. అవన్నీ వట్టి పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా మళ్లీ బీటౌన్ డెబ్యూ వార్త తెరపైకి వచ్చింది. ఈ భామ బాలీవుడ్ తెరంగేట్రానికి అంతా సిద్ధమైనట్టు ఫిలింనగర్ సర్కిల్లో న్యూస్ రౌండప్ చేస్తోంది. తాజా కథనాల ప్రకారం బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ఓ ప్రేమకథా చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడని తెలిసిందే. యశ్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌లో సునీల్ పాండే దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో సాయిపల్లవి ఫీమేల్ లీడ్ రోల్‌లో మెరవబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఇప్పటికే శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీ ప్రేక్షకులకు దగ్గరైన సాయి పల్లవి.. డైరెక్ట్ బీటౌన్ ఎంట్రీ ఇవ్వబోతుందన్న వార్తలపై ఏదైనా స్పందిస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. సాయిపల్లవి ప్రస్తుతం శివ కార్తికేయన్‌తో కలిసి ఎస్కే 21లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. లాల్ సింగ్ చడ్డా సినిమా ఫెయిల్యూర్ తర్వాత అమీర్ ఖాన్ కొత్త సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.